నేటి కందం- నేటికి అందం

దేహమునకు స్వాస్థ్యము నిడ?
గేహమునకు మోదము నిడ..కీర్తించుచు?వ్యా
మోహముతో జరుపవలయు
నాహార దినోత్సవంబు నానందముతోన్

(అక్టోబరు 16 ప్రపంచ ఆహార దినం)

-రాధశ్రీ
సెల్:9494481210

నేటి నిజం

తెలుగు దినపత్రిక

చురక

ఉద్యమాల రెక్కలిరిచే
ఉన్మాదపు రాజ్య తంతు
చెరలో వేసి నొక్కుతుంది
చైతన్యపు ప్రశ్న గొంతు
ఆరోపిత ఉగ్రవాద
అధికారపు హింస క్రీడ
నిర్దోషిగా బయటపడ్డా
నిందు శ్వాస తీసే జాడ

-వేల్పుల నారాయణ
9440433475



website2:www.netinijam.com2

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | బుధవారం 16-10-2024 | NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 | సంపుటి :31 | సంచిక:62 | పేజీలు:6 | వెల: రూ.1/-

ఢిల్లీలో వాయుకాలుష్యం.. సీఎం ఉన్నత స్థాయి సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 15 : దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం పెరుగుతున్నది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి అతిశి ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. భేటీలో పర్యావరణశాఖ మంత్రి గోపాల్‌రాయ్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (ఉఖీంఖ) తొలి దశ యాక్షన్ ప్లాన్ ఆంక్షలు మంగళవారం ఉదయం నుంచి ఢిల్లీలో అమలులోకి వచ్చాయి. సెంట్రల్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ నబ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గాలి వీచడం, వర్షం, ఉష్ణోగ్రతలు తగ్గిన సమయంలో గాలి నాణ్యత సూచీ పడిపోతుందని పర్యావరణ మంత్రి గోపాల్‌రాయ్ పేర్కొన్నారు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 200 నుంచి 300 పెరగ్గా యాక్షన్ ప్లాన్‌ని అమలులోకి తీసుకువచ్చారు. ఇప్పటికే పలు ఆంక్షలు అమలు చేస్తుండగా.. మరిన్ని ఆంక్షలు అమలు చేయనున్నారు.

పాత వాహనాలను నియంత్రించేందుకు కసరత్తు చేస్తున్నారు. బొగ్గు దుకాణాలతో పాటు జనరేట్ల వినియోగంపై నిషేధానికి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అలాగే, హోటల్స్, రెస్టారెంట్లలో కలప వినియోగంపై పూర్తిగా నిషేధం విధించనున్నారు. పాత పెట్రోల్ (బీఎస్-3, డీజిల్ (బీఎస్-4) వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించనున్నారు. అలాగే, నిర్మాణాలు, కూల్చివేత కార్యకలాపాల్లో దుమ్మధూళిని తగ్గించేందుకు చర్యలు చేపట్టనున్నారు. రోడ్లను యంత్రాలతో శుభ్రం చేస్తూ ఎప్పటికప్పుడు నీటిని చల్లనున్నారు. వాహనాలకు సంబంధించి పీయూసీ నిబంధనలను కచ్చితంగా పర్యవేక్షించనున్నారు. వాహనాలలో టైర్ ప్రెజర్ సరిగ్గా ఉండేలా చూసుకోవాల్సి ఉంటుంది. సిగ్నల్ వద్ద వాహనాలను ఇంజిన్ నిలిపివేయాల్సి ఉంటుంది. మరో వైపు ఢిల్లీలో ఛట్ పూజలకు సన్నాహాలు ప్రారంభయ్యాయి. ప్రభుత్వం ఢిల్లీలో వెయ్యి కంటే ఎక్కువగా ఘాట్‌లను సిద్ధం చేయనున్నది.

ఉచిత వాగ్దానాలపై కేంద్రం ఎన్నికల కమిషన్ కి సుప్రీంకోర్టు నోటీసులు

న్యూ ఢిల్లీ అక్టోబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్)బి;దేశంలో ఎన్నికలు వచ్చాయంటే చాలు.. ఉచిత వాగ్దానాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. రాజకీయ నాయకులు ఎన్నికల్లో గెలిచేందుకు ఇష్టమొచ్చినట్లు వాగ్దానాలు ఇస్తుంటారు. ప్రజలు వాటిని నమ్మి ఓట్లేస్తే.. గెలిచిన తర్వాత ఆ నాయకులు మళ్లీ అటువైపు కూడా చూడరు. హామీలను గాలికొదిలేసి తమకేం తెలియదన్నట్లు వ్యవహరిస్తుంటారు. ఈ నేపథ్యంలో రాజకీయ నాయకుల ఉచిత వాగ్దానాలపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు అయ్యింది.ఎన్నికల ప్రచార సమయంలో రాజకీయ పార్టీలు ప్రకటించే ఉచిత వాగ్దానాలను లంచంగా ప్రకటించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. అటువంటి వాగ్దానాలను అరికట్టడానికి పోల్ ప్యానెల్ వెంటనే చర్యలు తీసుకోవాలని పిటిషనర్ అభ్యర్థించారు. ఈ క్రమంలో ఉచిత వాగ్దానాలపై కేంద్రం, ఎన్నికల కమిషన్(ఇసి)కి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. దీనిపై స్పందించాలని న్యాయస్థానం పేర్కొంది.

దేశ రక్షణలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక అడుగు ముందడుగు

-వికారాబాద్ పూడూర్‌లో రేడార్ కేంద్రం శంఖుస్తాపనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వికారాబాద్ అక్టోబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);దేశ రక్షణలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక అడుగు ముందుకు వేయబోతోందని తెలంగాణ రాష్ట్రం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.మంగళవారం వికారాబాద్ పూడూర్ లో రేడార్ కేంద్రం శంఖుస్తాపనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. దేశ రక్షణకు సంబంధించి కీలకమైన డిఫెన్స్,ఎన్.ఎఫ్.సీ లాంటి కేంద్రాలకు హైదరాబాద్ గుర్తింపు పొందిందని,కొందరు వీఎల్ఎఫ్ ను వివాదం చేసే ప్రయత్నం చేస్తున్నార న్నారు. వీఎల్ఎఫ్ తో ప్రజలకు అన్యాయం జరుగుతుందని అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని,. తమిళ నాడులోనూ 1990లో ఇలాంటిదే ప్రారంభించారు.అక్కడి ప్రజలకు ఎలాంటి నష్టం జరగలేదన్నారు.. దేశంలో రెండో వీఎల్ఎఫ్ మన ప్రాంతంలో రావడం గర్వకారణం.ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను తెలంగాణ సమాజం గుర్తించాల న్నారు.. వివాదాలకు తెరలేపుతున్నవారు దేశ రక్షణ గురించి ఆలోచన చేయాలి... దేశం ఉంటేనే మనం ఉంటాం.. మనం ఉంటేనే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది దేశ రక్షణ కోసం ఏర్పాటు చేసే ప్రాజెక్టులను కూడా రాజకీయాల మోసం వివాదం చేసేవారికి కనువిప్పు కలగాలి. 2017లోనే భూ బదలాయింపు, నిధుల కేటాయింపు లాంటి పూర్తి నిర్ణయాలన్నీ గత ప్రభుత్వ హయాంలోనే జరిగాయి. ప్రాజెక్టును ప్రారంభించాలని రాజ్ నాథ్ సింగ్ అడగగానే మేం కొనసాగించాందేశ రక్షణ విషయంలో రాజీ పడొద్దనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించామ న్నారు. పర్యావరణ ప్రేమికులకు నేను ఒకటే చెబుతున్నా... దేశం, దేశ ప్రజలు సురక్షితంగా ఉంటేనే పర్యావరణ రక్షణ గురించి ఆలోచించగలం...దేశ భద్రతకు సంబంధించిన ప్రాజెక్ట్ ను వివాదాస్పదం చేయడం సమంజసం కాదన్నారు.ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీలు, రాజకీయాలు... దేశ రక్షణ విషయంలో కలిసికట్టుగా ముందు కెళ్లాలి.వీఎల్ఎఫ్ ను ముందుకు తీసుకెళ్లేందుకు మా ప్రభుత్వం పూర్తి మద్దతుగా ఉంటుంది.ఇక్కడ ఉన్న

రామలింగేశ్వర స్వామి ఆలయానికి వచ్చేవారిని అనుమతించాలని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ గారికి విజ్ఞప్తి చేసారూ..ఆలయానికి ఇబ్బందులు కలిగించొద్దని కోరుతున్నానన్నారు.ప్రజల సెంటిమెంట్, విశ్వాసాన్ని గౌరవించి ఆలయానికి వెళ్లేందుకు దారి ఇవ్వాలన్నారు.ఈ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే విద్యా సంస్థల్లో ఈ ప్రాంత ప్రజలకు 1/3వ వంతు సీట్లు కేటాయించాలని కోరారు.

ఐఏఎస్ అధికారుల తీరుపై క్యాట్ ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు

-స్థానికత ఉన్నప్పటికీ.. స్వాపింగ్ చేసుకునే అవకాశం గైడ్‌లైన్స్‌లో ఉందా? ప్రశ్నించిన క్యాట్

హైదరాబాద్, అక్టోబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తెలంగాణలో పని చేస్తున్న ఏపీ కేడర్ అధికారులు.. ఏపీకి వెళ్లాల్సిందేనంటూ కేంద్ర ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో.. సదరు ఐఏఎస్ అధికారులు క్యాట్(అయి)లో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన క్యాట్.. ఐఏఎస్ అధికారుల తీరుపై సంచలన కామెంట్స్ చేసింది. ఐఏఎస్ అధికారుల పిటిషణ్‌పై క్యాట్‌లో సీరియస్‌గా వాదనలు జరిగాయి. డీవోపీటీ జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ అధికారుల తరపున న్యాయవాదులు గట్టిగా వాదించారు. అయితే, ఐఏఎస్ అధికారుల తీరుపై క్యాట్ ధర్మాసనం సంచలన వ్యాఖ్యలు చేసింది.ఏపీలో వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని.. వారికి సేవ చేయాలని మీకు లేదా? అంటూ ఐఏఎస్ అధికారులను క్యాట్ సూటిగా ప్రశ్నించారు. ఐఏఎస్‌ల కేటాయింపులపై డీవోపీటీకీ పూర్తి అధికారాలున్నాయంటూ స్పష్టం చేసింది ధర్మాసనం. స్థానికత ఉన్నప్పటికీ.. స్వాపింగ్ చేసుకునే అవకాశం గైడ్‌లైన్స్‌లో ఉందా? అని క్యాట్ ప్రశ్నించింది. అయితే, వన్ మెన్ కమిటీ సిఫారసులను డీవోపీటీ పట్టించుకోవడం లేదంటూ ఐఏఎస్ తరపున న్యాయవాదులు వాదించారు. దీంతో వన్ మెన్ కమిటీ ఏర్పాటుపై వివరాలు అడిగింది క్యాట్. అదే సమయంలో 1986 బ్యాచ్ అధికారులతో స్వాపింగ్ ఎలా చేసుకుంటారంటూ ప్రశ్నించింది. ఇలా.. క్యాట్‌లో వాడి వేడి వాదనలు జరిగాయి. మరి క్యాట్ ఎలాంటి తీర్పునిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

మేం ఇక్కడే ఉంటామంటూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సందర్భంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను తమ తమ క్యాడర్ కేటాయింపుల ప్రకారం ఏపీ, తెలంగాణకు కేటాయించారు. అయితే, ఇప్పుడు ఆ అధికారులు తమకు కేటాయించిన రాష్ట్రాలకు వెళ్లబోమంటున్నారు. ఏ రాష్ట్రానికి కేటాయించిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు.. ఆ రాష్ట్రానికి వెళ్లాలంటూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం రిలీవింగ్ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ఆ ఉత్తర్వులను సవాల్ చేస్తూ పలువురు అధికారులు సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్(అయి)ను ఆశ్రయించారు. తాము ప్రస్తుతం పని చేస్తున్న రాష్ట్రంలోనే ఉంటామంటూ.. కాట ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్, గుమ్మడి సృజన, రొనాల్డ్ రోస్ క్యాట్‌లో పిటిషన్ దాఖలు చేశారు.

కెనడా భారత్ దేశాల మధ్య భగ్గుమన్న దౌత్యయుద్ధం

-ఇరుదేశాల మధ్య మరోసారి నిప్పు రాజేసిన నిజ్జర్ హత్యోదంతం
-కెనడాలోని రాయబారుల భద్రతకు ముప్పు ఉందన్న భారత్
-దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించుకోవాలని నిర్ణయం నిజ్జర్
- కెనడా దౌత్యవేత్తలకు భారత్ అల్టిమేటం

న్యూఢిల్లీ అక్టోబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : భారత్, కెనడాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తి స్థాయిలో బెడిసికొట్టాయి. కెనడాలోని ఖలిస్థానీ వేర్పాటువాద నేత హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యోదంతం ఇప్పుడు ఇరుదేశాల మధ్య తిరిగి చిచ్చు రగిల్చింది. కెనడా నుంచి తమ దేశ దౌత్య ఉన్నత ప్రతినిధి హై కమిషనర్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు భారత ప్రభుత్వం సోమవారం ప్రకటించింది. ఆ తరువాత కెనడా పట్ల తమ వైఖరిని కఠినతరం చేసింది. కెనడాకు చెందిన ఆరుగురు దౌత్యవే లు శనివారం లోగా భారతదేశం విడిచిపెట్టి వె ళ్లాలని ఆదేశించింది. మరో వైపు కెనడా కూడా తమ దేశంలోని ఆరుగురు దౌత్యవేత్తలను బహిష్కరించింది. వీరు మోడీ ఏజెంట్లు అని, కెనడాలో వీరు సాగిస్తున్న క్రిమినల్ కార్యకలాపాలపై తగు సాక్షాధారాలు, సమాచారం తమ వద్ద ఉన్నాయని కెనడా పోలీసు వర్గాలు ప్రకటించాయి.దీనిని ప్రాతిపదికగా చేసుకుని రాయబారులను తాము బయటకు పంపిస్తున్నట్లు కెనడా ప్రభుత్వం ప్రకటించింది. పరస్పర ఆరోపణలు, దౌత్యవేత్తల బహిష్కరణలతో ఇప్పుడు ఇరుదేశాల మధ్య దౌత్యసంబంధాలు పూర్తిగా తెగినట్లు అయ్యాయి. భద్రతా కారణాల వల్ల వెంటనే ఇండియా హై కమిషనర్ సంజయ్ కుమార్ వర్మను తిరిగి రప్పించేందుకు చర్యలు చేపట్టినట్లు భారత ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇది తాము ముందుగా తీసుకుంటున్న చర్య కాదని, కెనడా ప్రభుత్వం నిజ్జర్ హత్య కేసు విచారణలో కెనడాలోని భారతీయ హై కమిషనర్‌ను అనుమానితుడిగా ప్రకటించడం, ఆయనపై దర్యాప్తు అవసరం ఉందని తెలియచేయడం కవ్వింపు చర్య అని భారత విదేశాంగ శాఖ సోమవారం మండిపడింది. అక్కడి ఉగ్రవాది హత్య ఎందుకు జరిగిందనేది సరైన రీతిలో ఆరా తీయకుండా, భారతదేశంపై అనుమానాలు వ్యక్తం చేయడం, ఈ క్రమంలో చివరికి హైకమిషనర్ కూడా విచారణ వ్యక్తుల జాబితాలో ఉన్నట్లు తెలియచేయడం అసాధారణ చర్య అవుతుందని భారత ప్రభుత్వం ఢీటుగా స్పందించింది.ప్రస్తుత పరిస్థితుల్లో కెనడాలోని భారత హై కమిషనర్‌కు కానీ సిబ్బందికి కానీ అక్కడి ప్రస్తుత ప్రభుత్వం సరైన రక్షణ ఇస్తుందనే నమ్మకం లేదు.

ఇందుకు అవసరం అయిన కట్టుబాట్లకు కూడా వారు దిగుతారని తాము అనుకోవడం లేదని, ఈ దశలో హై కమిషనర్ భద్రతను పరిగణనలోకి తీసుకుని వెంటనే వెనకకు పిలిపించాలనే నిర్ణయానికి వచ్చినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. ఈ విషయాన్ని తాము సోమవారం సాయంత్రం కెనడాకు చెందిన దౌత్య వ్యవహారాల ఇన్‌చార్జికి తెలియచేసినట్లు కూడా విదేశాంగ మంత్రిత్వశాఖ వెల్లడించింది. అక్కడి ట్రూడో ప్రభుత్వం చర్యలు దౌత్య సిబ్బంది భద్రతకు అనుగుణంగా లేవు. అక్కడ పూర్తి స్థాయిలో తీవ్రవాదం, అంతకు మించిన వేర్పాటువాద ఉగ్రవాదం పెచ్చరిల్లింది. సంబంధిత హింసాకాండ ప్రమాదకరం అయిందని విదేశాంగ మంత్రిత్వశాఖ తమ ప్రకటనలో తెలిపింది. ఇప్పుడు భారత్‌కు వేరే దారి లేదు. అక్కడి రాయబారిని వెంటనే స్వదేశానికి తిరిగి తీసుకురావడం కీలకం అయిందని వివరించారు.

తమకు అందిన సమాచారం మేరకు కెనడాలో హై కమిషనర్, కొందరు దౌత్యవేత్తలను ఉగ్రవాదులు తమ హిట్‌లిస్టులో పెట్టుకున్నట్లు, ఈ మేరకు వారి వద్ద నిర్దేశిత జాబితా ఉన్నట్లు తెలిసిందని,ఈ పరిస్థితుల్లో వారందరిని ఇక్కడికి తీసుకురావడం కీలక విషయం అయిందని విదేశాంగ శాఖ తెలిపింది.తమ దేశ పౌరుడు అయిన నిజ్జర్ పూర్వాపరాల సంగతి పక్కన పెడితే తమ దేశ పౌరుడి హత్య జరిగినందున , దీని వెనుక భారతదేశ నిఘా సంస్థలు ఇతర అధికారుల హస్తం ఉందని భావించినందున తాము సంబంధితులందరిపైనా దర్యాప్తు జరిపి తీరుతామని పలుసార్లు కెనడా ప్రధాని ట్రూడో చెపుతూ వచ్చారు. ఇప్పుడు తాజాగా భారత హై కమిషనర్ పాత్రపై దర్యాప్తు జరుగుతున్నట్లు , ఆయన తమ పర్సన్ ఆఫ్ ఇంట్రెస్టు జాబితాలో ఉన్నట్లు కెనడా ప్రకటించడంతో ఇంతవరకూ అంతర్గతంగా రగులుకుంటున్న వివాదం ఇప్పుడు మరింత భగ్గుమంది.సోమవారం పలు కీలక పరిణామాలు చకచకా జరిగాయి. సోమవారం సాయంత్రం కెనడా రాయబారి స్టీవర్ట్ వీలర్‌కు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ సమన్లు వెలువరించింది. ఆయనను పిలిపించి కెనడా ప్రభుత్వ ఉద్దేశం ఏమిటని నిలదీసింది. కెనడాలో ఓటు బ్యాంక్ రాజకీయాల్లో లబ్ధి కోసం ప్రధాని ట్రూడ్ అచారక రీతిలో దౌత్యవేత్తలపై తప్పుడు ఆరోపణలు చేస్తే, చివరికి హత్యోదంతం, అందులోనూ ఓ ఉగ్రవాది అంతం విషయంలో ఏకంగా హై కమిషనర్, ఆయన పరిధిలోని దౌత్యసిబ్బందిని అనుమానితులుగా పేర్కొనడం గర్హనీయం అని తెలిపారు. ఆ తరువాత హై కమిషనర్ ఉపసంహరణ నిర్ణయం ప్రకటించారు.

గచ్చిబౌలిలో దారుణం.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిపై అత్యాచారం

హైదరాబాద్ అక్టోబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: గచ్చిబౌలిలో దారుణం చోటుచేసుకుంది. ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిపై ఇద్దరు యువకులు అత్యాచారం చేశారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని మసీద్ బండ ప్రాంతంలో ఆటోలో యువతిపై యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. దీంతో సదరు యువతి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఇద్దరు యువకుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మోగిన ఎన్నికల నగారా..

న్యూఢిల్లీ, అక్టోబర్ 15 : దేశంలో మరోసారి ఎన్నికల నగారా మోగింది. మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది.

మహారాష్ట్ర లో మొత్తం 288 స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ ప్రకటించింది. ఇందుకోసం అక్టోబర్ 22న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు పేర్కొంది. 29వ తేదీ వరకూ నామినేషన్ల స్వీకరణకు గడువు ఉండగా.. నామినేషన్ల ఉపసంహరణకు నవంబర్ 4 వరకు గడువు ఉంటుంది. ఇక నవంబర్ 20న ఎన్నికలు నిర్వహించి.. 23న ఫలితాలు వెల్లడించనున్నట్లు ఈసీ వివరించింది. రాష్ట్రంలో మొత్తం 9 కోట్ల 63 లక్షల మంది ఓటర్లు ఉండగా.. లక్షా 186 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. కాగా, నవంబర్ 26తో మహారాష్ట్ర అసెంబ్లీ గడువు ముగియనుంది.

మరోవైపు జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు కూడా ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది.

81 అసెంబ్లీ స్థానాలకు గానూ రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. తొలి విడతలో 43 స్థానాలకు నవంబర్ 13న ఎన్నికలు జరగనున్నాయి. మిగిలిన 38 స్థానాలకు నవంబర్ 20న ఎన్నికలు ఉంటాయి.

ఇక నవంబర్ 23న ఓట్ల లెక్కింపు చేపట్టి.. ఫలితాలు వెల్లడిస్తారు. రాష్ట్రంలో మొత్తం 2.6 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. 29,562 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఈసీ తెలిపింది. ఇక వచ్చే ఏడాది జనవరి 5తో జార్ఖండ్ అసెంబ్లీ గడువు ముగియనుంది.

ఈ సందర్భంగా సీఈసీ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియ మొత్తం వెబ్‌కాస్టింగ్ చేయనున్నట్లు తెలిపారు.

ఫిర్యాదుల స్వీకరణకు సీ విజిల్ యాప్ అందుబాటులో ఉంటుందని చెప్పారు. మద్యం, డ్రగ్స్, కానుకలు పంపిణీ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆన్‌లైన్ వాలెట్‌లపైనా నిఘా ఉంటుందని.. సోషల్ మీడియాలో వచ్చే వార్తలపై నిఘా పెడుతున్నట్లు సీఈసీ తెలిపారు.

మరోవైపు జమ్ము కశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల నిర్వహణపై కూడా సీఈసీ రాజీవ్ కమార్ మాట్లాడారు. 'జమ్ము కశ్మీర్, హర్యానా ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాం. కశ్మీర్ ఎన్నికల నిర్వహణపై ప్రపంచ దేశాల నుంచి ప్రశంసలు అందాయి. ఉగ్రదాడులకు భయపడకుండా ప్రజలు ఓటేశారు. హింసాత్మక ఘటనలు ఒక్కటీ జరగకుండా ఎన్నికలు నిర్వహించాం. ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించినా కొందరు విమర్శలు చేస్తున్నారు' అని అన్నారు.

బాణసంచా దుకాణాల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి : సీపీ

ఖమ్మం, అక్టోబర్ 14 : ఖమ్మం జిల్లాలో బాణసంచా దుకాణాలు పెట్టుకోదలచిన వ్యాపారులు అక్టోబర్ 25 తేదీ సాయంత్రంలోపు పోలీస్ కమిషనర్ కార్యాలయానికి సంబంధిత పత్రాలతో వచ్చి దరఖాస్తు చేసుకొని, అనుమతి పొందాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఓ ప్రకటనలో తెలిపారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాల్లో వ్యాపారులు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు.

పోలీస్ శాఖ, నగర పాలక శాఖ, అగ్నిమాపక శాఖలు నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే అనుమతితో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బాణసంచా విక్రయించే వ్యాపారులతో పాటు, టపాకాయలు కాల్చే ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.ధరఖాస్తుతో పాటు ఏఈ-5 ఫామ్, సెల్ఫ్ అఫిడవిట్, చలానా రిసీప్ట్, ఆధార్ కార్డ్, ఫోటో జతపరచి పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అందజే యాలన్నారు. అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా, తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీపావళి సందర్భంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా బాణసంచా విక్రయదా రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

దేశ భద్రత విషయంలో రాజకీయాలు చేయడం సరికాదు

-వికారాబాద్ జిల్లా దామగుండం రాడార్ కేంద్రానికి శంకుస్థాపన
- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్

వికారాబాద్ అక్టోబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : దేశ భద్రత విషయంలో రాజకీయాలు చేయడం సరికాదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్. వికారాబాద్ జిల్లా దామగుండం వద్ద రాడార్ కేంద్రానికి ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాజ్ నాథ్ మాట్లాడుతూ.. రాడార్ కేంద్రం ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర సర్కార్కు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కృషి అభినందనీయం అని కొనియాడారు."అబ్దుల్ కలాం జయంతి నాడు ఈ రాడార్ ప్రాజెక్ట్ శంకుస్థాపన జరగడం హర్షించదగ్గ విషయం. రక్షణ రంగ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు మంచి పేరు ఉంది. దేశ భద్రతలో రాడార్ స్టేషన్ కీలకం. కమ్యూనికేషన్ రంగంలో టెక్నాలజీ ఎప్పటికప్పుడు మారుతూ వస్తోంది. రాజకీయాలు వేరు.. దేశ భద్రత వేరు. తపాలా వ్యవస్థ అనేక ఏళ్లు ఉపయోగపడింది. ప్రస్తుతం ఇంట్లో కూర్చునే అనేక కోర్సులు నేర్చుకునే అవకాశం వచ్చింది. దేశ భద్రత విషయంలో రాజకీయాలు చేయడం తగదు" అని రాజ్ నాథ్ మరోసారి ఉద్ఘాటించారు.కలిసి పని చేస్తాం..రాజకీయాలకతీతంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పని చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో అతిపెద్ద రాడార్ స్టేషన్ గా పూడూరు మండలంలో ఏర్పాటు చేసిన కేంద్రం నిలుస్తుందని సీఎం అన్నారు. వికారాబాద్ జిల్లా పూడురు మండలంలో భారత నేవీ ఏర్పాటు చేస్తోన్న రాడార్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాడార్ స్టేషన్ కు భూమిపూజ చేసిన అనంతరం సీఎం మాట్లాడుతూ.. దేశ రక్షణలో తెలంగాణ భాగస్వామ్యం కీలకమన్నారు. రాడార్ స్టేషన్ పై కొందరు లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారన్నారు. దేశ ప్రయోజనాలకు సంబంధించిన విషయాన్ని కూడా రాజకీయం చేయడం తగదన్నారు. బీఆర్ఎస్ పదేళ్లు అబద్ధాలు చెప్పిందని... ఇప్పుడు ఈ అంశంలోనూ బీఆర్ఎస్ నేతలు అవే అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు.

సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్కలకు కీలక బాధ్యతలు!

హైదరాబాద్ అక్టోబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ(ఏఐసిసి) పార్టీ తెలంగాణ మంత్రులైన సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిలకు కీలక బాధ్యతలు అప్పగించింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వారిని సీనియర్ ఆబ్జర్వర్లుగా నియమించింది. ఈ మేరకు ఏఐసిసి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ జాబితాలో తెలంగాణ నుంచి ముగ్గురికి చోటు దక్కింది.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సహా పార్టీ సీనియర్ నేతలు తారిఖ్ అన్వర్, అధిర్ రంజన్ చౌదరిలను జార్ఖండ్ పరిశీలకులుగా నియమించారు.

గురుకుల పాఠశాల గెట్లకు తాళాలు వేసిన వారి పై క్రిమినల్ కేసులు

- కలెక్టర్లకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు -

హైదరాబాద్ అక్టోబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్);గురుకుల పాఠశాల గెట్లకు తాళాలు వేసిన వారి పై క్రిమినల్ కేసులు వేయాలని కలెక్టర్లకు - రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారి చేసారు.దసరా సెలవుల అనంతరం విద్యాశాఖకు సంబంధించి గురుకు లాలు, కాలేజీలు , పాఠశాలలు ప్రారంభం అవుతు న్నాయి.70 శాతం గురుకులాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి..ఇది ఈ 10 నెలల్లో పెట్టిన బకాయిలు కాదు ఇది యజమానులు గమనించా లి..గత కొద్ది సంవత్సరాలుగా రాని బకాయిలు అడగలేక..గౌరవ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి గారి నాయకత్వంలో వివరాలు తెప్పించు కొని వాటిని విడుదల చేసి భవనాల సమస్యలు పరిష్కరించాలని సమావే శాలు కూడా నిర్వహించాము..నేడో రేపు నిధులు విడుదల చేసే సమయంలో ప్రభుత్వంతో ఎవరి మాటలు పట్టుకొని కావాల్సి కవ్వింపు చర్యలకు పాల్పడవద్దని క

పోషకాహార లోపం ఆరోగ్య భారతానికి శాపం...!

(16 అక్టోబర్ "ప్రపంచ ఆహార దినం" సందర్భంగా)

1945లో ఐక్యరాజ్యసమితిలోని 'ఆహార, ఆరోగ్య సంస్థ (ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్)' వ్యవస్థాపక దినాన్ని పురస్కరించుకొని 1979లో ఐరాస తీర్మానం ప్రకారం 1981 నుండి 150కి పైగా దేశాలలో ప్రతి ఏటా 16 అక్టోబర్ రోజున విశ్వవ్యాప్తంగా 'ప్రపంచ ఆరోగ్య దినం (వరల్డ్ ఫుడ్ డే)' పాటించడం జరుగుతోంది. ఆహార భద్రతకు సంబంధించిన 'వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్, ఇంటర్నేషనల్ ఫండ్ ఫర్ అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్' వేదికలు కూడా ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తారు.

ప్రపంచ ఆహార దినం-2024 నినాదం:

ప్రపంచవ్యాప్తంగా 99 శాతం అభివృద్ధి చెందుతున్న దేశాలకు చెందిన 821 మిలియన్ల ప్రజలు పోషకాహార లోపంతో బాధ పడుతున్నారు. ప్రపంచ మహిళల్లో 60 శాతం ఆకలి/రక్తహీనత సమస్యలతో, 20 మిలియన్ల శిశు మరణాలు తక్కువ బరువు వల్ల జరుగుతున్నాయని తేలింది. పోషకాహార లోపంతో 5 ఏళ్ళలోపు పిల్లలు 50 శాతం చనిపోతున్నారనే వార్త చాలా విచారకరం. పేదరికం, కరువులు, ఆకలి చావులు, అవిద్య, అధిక జనాభా, అధిక ధరలు, మరియు నిరుద్యోగ సమస్యలు ఆహార భద్రతకు విఘాతాలుగా చాలా దేశాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఆహార లభ్యతకు ఆధారం వ్యవసాయమే. ఆహారంతో ఆరోగ్యం, విద్య ముడివడి ఉంటాయి. ప్రపంచ ఆహార దినం-2024 థీమ్‌గా "ఆహార హక్కు : ఉన్నత జీవితానికి ఉన్నత భవిష్యత్తు (రైట్ టు ఫుడ్ : ఫర్ ఏ బెట్టర్ లైఫ్ అండ్ ఏ బెట్టర్ ఫ్యూచర్)"ని తీసుకొని పలు కార్యక్రమాలుగా సెమినార్లు, కార్యశాలలు, అవగాహనలు నిర్వహించడం జరుగుతోంది. ఆహారధాన్యాల ఉత్పత్తి, పంపిణి మరియు భద్రతలను శాస్త్రీయంగా చేయాల్సి ఉంటుందనే విషయాలను చర్చిస్తారు.

పోషకాహారం హక్కు కావాలి:

అందరికీ పోషకాహారం కనీస హక్కు. ఆహార కొరతతో ఆకలి చావులు జాతికే అవమానకరం. భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న, పేద దేశాల్లో ఆహార భద్రత సమస్య ఎండమావిలా వెంటాడుతోంది. కరోనా వైరస్ కల్లోల కాలంలో పోషకాహారమే ఏకైక అవసరం అని, సమతుల ఆహారంతోనే రోగనిరోధకశక్తి పెరుగుతుందని విన్నాం. ఆహార కొరత నుండి బయట పడడానికి ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడులు, ఆహార ధాన్యాలను సమర్థవంతంగా సకాలంలో ప్రజలకు పంపిణీ చేయడం లాంటి చర్యలు దోహదపడతాయి. ఆహార పదార్థాలలో బియ్యం, పప్పులు, పండ్లు, మాంసాహారం, చేపలు, గుడ్లు, కూరగాయలు, దుంపలు, తృనధాన్యాలు, చిక్కుల్లు, కాఫీ, టీ వంటివి వస్తాయి. ప్రపంచీకరణ, పట్టణీకరణ, ఆధునిక ఆహారపు అలవాట్లు, పెరిగిన ఆదాయాలు వంటి అంశాలు కూడా ఆహార భద్రతను ప్రభావితం చేస్తున్నాయని ఐరాస 'ఆహార, వ్యవసాయ సంస్థ' అంటోంది.

ఆహార అభద్రతకు కారణాలు, అధిగమించే మార్గాలు:

భారతదేశంలో ఆహార ఉత్పత్తి తగ్గడం, డిమాండ్ పెరగడంతో ధరలకు రెక్కలు రావడం జరుగుతోంది. ప్రభుత్వాల నిర్లక్ష్యం, అస్పష్ట జాతీయ విధానాలు, అవినీతి, పేదరికం, నిరక్షరాస్యత, అధిక జనాభా, పెట్టుబడి సహాయం లేక పోవడం, కరువు కాటకాలు, అనారోగ్యం, పర్యావరణ కాలుష్యం, సంప్రదాయ వ్యవసాయ పద్ధతులు, పంపిణీలో లోపాలు, మార్కెట్లు అందుబాటులో లేకపోవడం, రవాణ మరియు సాంఘీక సమస్యలు లాంటి సమస్యలు ఆహార కొరతకు కారణాలుగా నిలుస్తున్నాయి. గ్రామీణ వ్యవసాయానుబంధ మౌళిక వసతుల కల్పన, మద్దత్తు ధర, ఆధునిక వ్యవసాయ పద్ధతులకు చేయూత, చిన్న సన్నకారు రైతులకు వ్యవసాయ పెట్టుబడి సకాలంలో అందించడం, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టంగా నిర్వహించడం, జనాభా నియంత్రణ, రవాణా వ్యవస్థను కల్పించడం లాంటి చర్యలు ఆహార కొరతను తగ్గిస్తాయి.

ఆకలిగా ఉన్నపుడు కడుపు నింపడానికి ఆహారం తీసుకోవడం మాత్రమే ఆరోగ్యానికి పరిష్కారం కాదని, మనం తీసుకునే ఆహారం సమతుల పోషకాలతో నిండి ఉండాలనేది అతి ముఖ్యమని అర్థం చేసుకోవాలి. ఇవన్నీ ఆకలింపు చేసుకొని ఆకలి చావులు లేని సంపన్న భారతదేశాన్ని నిర్మించే యజ్ఞంలో మనందరం భాగస్వాములం అవుదాం.

– డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

పత్తి రైతుల జీవితాలతో కాంగ్రెస్ సర్కారు చెలగాటం: కేటీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 15 : పత్తి రైతుల జీవితాలతో కాంగ్రెస్ సర్కారు చెలగాటం ఆడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (ఐఖీ) ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న పెట్టుబడి సాయం అందించేలేదు, నేడు కష్టపడి పండించిన పంటను పంటను కొనుగోళ్లు చేయరా అని ప్రశ్నించారు. మార్కెట్‌కు దిగుబడి వచ్చినా సీసీఐ కేంద్రాలు ఎక్కడన్నారు. ఇందిరమ్మ రాజ్యమని చెప్పి దళారుల రాజ్యం తెస్తారా అని నిలదీశారు. బడే భాయ్ రాష్ట్రంలో పత్తి రైతుకు పట్టాభిషేకం చేస్తుండగా, ఛోటా భాయ్ పాలనలో మాత్రం పత్తి రైతు చిత్తవుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుజరాత్‌లో పత్తికి మద్దతు ధరకు మించి రూ.8,257 ఇస్తున్నారని, మరి తెలంగాణలో రేతుకు చెల్లిస్తున్నది కేవలం రూ.5 వేలేనా అని ప్రశ్నించారు. రెండేండ్ల క్రితం పత్తి ధర రూ.10 నుంచి రూ.15 వేలు పలికిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ అనర్థం ఏమిటని ఎక్స్ వేదిగా ఫైర్ అయ్యారు.'బడా భాయ్ రాష్ట్రంలో పత్తి రైతుకు పట్టాభిషేకం. ఛోటా భాయ్ పాలనలో మాత్రం పత్తి రైతు చిత్తు. గుజరాత్ లో మద్దతు ధరకు మించి రూ.8,257 రేటు. మరి తెలంగాణలో పత్తి రైతుకు కేవలం రూ.5 వేలేనా?. మార్కెట్ కు దిగుబడి వచ్చినా సీసీఐ కేంద్రాలెక్కడ?. ఇందిరమ్మ రాజ్యమని దళారుల రాజ్యం తెస్తారా?. రెండేళ్ల క్రితం పత్తికి 10 నుంచి 15 వేల ధర. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏమిటీ అనర్థం. నిన్న పెట్టుబడి సాయం అందించలేదు.. నేడు కష్టించి పండించినా కొనుగోళ్లు చేయరా.. పత్తి రైతుల జీవితాలతో కాంగ్రెస్ సర్కారు చెలగాటం. ముందుచూపు లేని ముఖ్యమంత్రి వల్లే ఈ అన్యాయం.' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

ఏనుగుల దాడిలో రైతు మరణం బాధకరం -పవన్ కల్యాణ్

అమరావతి, అక్టోబర్ 15: అన్నమయ్య జిల్లా పీలేరు సమీపం లోని బందార్లపల్లెలో. ఏనుగుల వల్ల రైతు దుర్మరణం చెందటం బాధాకర మని ఆవేదన వ్యక్తం చేశారు ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్. ఏనుగుల సంచారం వల్ల రాజారెడ్డి అనే రైతు దుర్మరణం పాలైన ఘటనపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో నేడు చర్చించారు. మృతి చెందిన రైతు కుటుంబాన్ని అటవీ శాఖ అధికారులు పరామర్శించి భరోసా ఇవ్వాలని ఆదేశించారు. మృతుని కుటుంబానికి అందాల్సిన నష్ట పరిహారం అందించే దుకు చర్యలు చేపట్టాలన్నారు. కర్ణాటక రాష్ట్ర అటవీ శాఖ అందించే కుంకీ ఏనుగులు వీలైనంత త్వరగా మన రాష్ట్రానికి వచ్చేలా చూడాలన్నారు.

వీ లేరు సమీపంలోని బందార్లపల్లెలో ఏనుగుల గుంపు హల్‌చల్ చేసింది.. అటవీప్రాంతం నుంచి పంటపొలాల్లోకి దూసుకెళ్లిన ఏనుగులు గుంపు విధ్వంసం సృష్టించాయి.. దేవళంపేట, అయ్యావాండ్లపల్లె, ఎర్రపాపిరెడ్డి పల్లెలో ఏనుగుల గుంపు పంటలకు తీవ్ర నష్టం కలిగించాయి.. వరి పంటను తొక్కి నాశనం చేశాయి ఏనుగులు.. ఇక, ఏనుగుల దాడిలో ఓ రైతు మృతి చెందాడు.. పుంగనూరు నుండి పీలేరు వైపునకు వెళ్తున్న ఏనుగుల గుంపు.. పీలేరు సమీపంలో ఇందిరమ్మ కాలనీ వద్ద మామిడి తోటలోకి చొరబడ్డాయి..

ఏకంగా 15 ఏనుగులు గుంపు మామితోటలను ధ్వంసం చేసింది.. అయితే, మామిడి తోపు యజమాని రాజారెడ్డిని ఏనుగులు తొక్కి చంపేశాయి. దీంతో, ఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు పోలీసులు.. మరోవైపు ఏనుగుల గుంపు సృష్టించిన విధ్వంసంపై అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు రైతులు.. ఇక, ఆ ఏనుగులను తిరిగి అటవీ ప్రాంతంలోకి పంపించే విధంగా తీసుకోవాల్సిన చర్యలపై దృష్టిసారించారు ఫారెస్ట్ అధికారులు. కాగా, ఇప్పటికే ఏనుగుల సమస్యపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టిసారించిన విషయం విదితమే.. దీనిపై ఏపీ-కర్ణాటక మధ్య ఒప్పందాలు కూడా జరిగాయి.

నేటి పోటీ ప్రపంచంలో ముందంజ వేయడానికి దేశంలోని యువతీ యువకులకు అవసరమైన నైపుణ్యాలను అందించాలన్నదే మా మిషన్ లక్ష్యం: శ్రీ జయంత్ చౌధరి

న్యూఢిల్లీ, అక్టోబర్ 15 : రెండు ప్రధాన కార్యక్రమాలను నిర్వహించడానికి మెటా తో భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ (ఎమ్ఎస్‌డీఈ) ఢిల్లీలో ఈ రోజు ప్రకటించింది. స్కిల్ ఇండియా మిషన్ కోసం ఉద్దేశించిన ఒక కృత్రిమ మేధ సహాయక వ్యవస్థ (ఏఐ అసిస్టెంట్)ను ఏర్పాటు చేయడం ఇందులో మొదటిది. హైదరాబాద్, బెంగళూరు, జోధ్ పుర్, చెన్నై, కాన్పూర్ లలో ఉన్న నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్ఎస్‌టీఐ) లో వర్చువల్ రియాలిటీ (వీఆర్), మిక్స్‌డ్ రియాలిటీ (ఎమ్ఆర్) రంగాలకు సంబంధించిన 5 ఉన్నత నైపుణ్య కేంద్రాల (సెంటర్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్.. సీఓఈలు)ను ఏర్పాటు చేయడం రెండోది.

ఈ భాగస్వామ్యం గురించి నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపక శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) శ్రీ జయంత్ చౌధరి మాట్లాడుతూ, "మన దేశంలో యువతీ యువకులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో ముందుకు సాగిపోవడానికి అవసరమైన నైపుణ్యాలను వారికి అందించాలన్నదే మా మంత్రిత్వ శాఖ ధ్యేయం. కృత్రిమ మేధ (ఏఐ), వర్చువల్ రియాలిటీ (వీఆర్), మిక్స్‌డ్ రియాలిటీ (ఎమ్ఆర్)ల వంటి సాంకేతికతలను స్కిల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా చేయడం ద్వారా అత్యాధునిక సాంకేతికతలు అందరికి అందుబాటులోకి వచ్చేటట్లుగా చూస్తూ, దేశంలో యువత అన్ని నూతన పద్ధతులను వ్యక్తిగతంగా వారే అంది పుచ్చుకొనేటట్లుగా మేం కృషి చేస్తున్నాం. మెటా తో ఈ రోజున మేం కుదుర్చుకొన్న భాగస్వామ్యం ఈ లక్ష్యాన్ని సాధించడంలో ఒక ముఖ్యమైన ముందంజ అని చెప్పాలి" అన్నారు.

ఈ భాగస్వామ్యం ద్వారా, మెటాకు ఉన్న ఓపెన్-సోర్స్ లామా నమూనా అందతో ఒక సరికొత్త ఏఐ-చాట్ బాట్ ను అభివృద్ధి చేస్తారు. ఇది స్కిల్ ఇండియా డిజిటల్ (ఎస్ఐడీ) పోర్టల్ లో అభ్యాస ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఎస్ఐడీ పోర్టల్ లో ఒక భాగంగా కలిపివేసే చాట్ బాట్ వినియోగదారులకు ప్రతి రోజూ 24 గంటలూ సహాయాన్ని అందిస్తుంది. ఫలితంగా వారు ఈ పాఠ్యక్రమం (కోర్స్) సమాచారాన్ని ఇట్టే అవగాహన చేసుకోవచ్చు. కోర్సు కు సంబంధించిన ప్రశ్నలను అడగడం- జవాబులను రాబట్టుకోవడం, లెక్చర్ సారాంశాలు అందుబాటులో ఉండడం, రివిజన్ కోసం తత్సంబంధిత వీడియోలను ఉపయోగించుకోవడం చేయవచ్చు. వాట్సాప్ (చిష్టజీబిబంజూజూ)లో లభించే చాట్ బాట్ ఇంగ్లిషులో, హిందీలో, ఈ రెండు భాషల మిశ్రమం లో కూడా లభ్యం అవుతుంది. దీనికి స్వర ఆధారిత శక్తి సామర్థ్యాలను కూడా జతపరచనున్నారు. దీనివల్ల దేశం అంతటా వేరు వేరు అవసరాలతో పోర్టల్ ను సందర్శించే వారికి ఇది మరింత చేరువ కాగలుగుతుంది. దీనికి అదనంగా, యూజర్ లు తమకు కావాల్సిన ఫలానా కోర్సు అంశాలను మాత్రమే కూడా అన్వేషించ వచ్చు. నైపుణ్యాలను అందించే కేంద్రాలు ఎక్కడ ఉన్నదీ కనుక్కోవచ్చు. వారికి వీలైన ప్రాంతంలో, వారి అభిరుచుల మేరకు సరిపడే ఉద్యోగ అవకాశాలు ఎక్కడ ఉన్నాయో తెలుసుకోవచ్చు. అంతేకాకుండా, నిరంతరం మెరుగుదల కోసం వారి వారి అవసరాలకు అనుగుణంగా ఉండే ఫీడ్ బ్యాక్ ను కూడా వారు అందుకొనేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్లాట్ ఫామ్ సేవల పరిధిని మరింత పెంచడానికి వీలుగా విలువైన విశ్లేషణ పూర్వక అంశాలను సైతం మంత్రిత్వ శాఖకు చాట్ బాట్ సమకూరుస్తుంది. ఏఐ అసిస్టెంట్ ప్రాజెక్టుకు సాంకేతిక భాగస్వామిగా వ్యవహరించే 'సర్వమ్ ఏఐ' ఆరు నెలల కాలం లోపు ప్రయోగాత్మక ప్రాతిపదికన చాట్ బాట్ ను తీర్చిదిద్ది రంగంలోకి దించే బాధ్యతను తీసుకోనుంది.

మెటా కు చెందిన ఓపెన్-సోర్స్ ఏఐ నమూనాలను దేశంలోని ఏఐ వ్యవస్థకు సహాయకారిగా మలచడంలోని ప్రధాన ఉద్దేశం ఏమిటంటే అది ఏఐ మిషన్ అవసరాలను తీర్చే భారీ సామాజిక, ఆర్థిక పరివర్తనకు దోహద పడే ప్రభావశీల ఏఐ పరిష్కారాలను అమలు లోకి తెచ్చేందుకు ఇ-గవర్నెన్స్ తో కలిసి పని చేయాలి అనేదే. ఎన్ఎస్‌టీఐ లలో ఏర్పాటు చేసే అయిదు ఉన్నత నైపుణ్య కేంద్రాలు (సీఓఈ స్) ఒక సురక్షితమైన వాతావరణంలో వర్తమాన నైపుణ్యాలకు మెరుగులు పెట్టుకొనేటందుకు అత్యాధునిక వీఆర్ సాంకేతికతను అటు బోధకులకు, ఇటు విద్యార్థులకు కూడా అందించనున్నాయి. ఏఐ అసిస్టెంట్ అంశంలో ఏర్పడ్డ భాగస్వామ్యం విద్యార్థులకు డిజిటల్ మాధ్యమం పరంగా నిరంతరం మద్దతును అందిస్తూ, సమాచార లభ్యతను సాఫీగా ఉండేటట్లుగా చూసి వారి విజ్ఞానార్జన పరిధిని పెంచనుంది. ఈ అయిదు కేంద్రాలు నైపుణ్యాభివృద్ధి సంబంధిత శిక్షణలో వాస్తవ కాల స్థితిగతులను సృష్టించి, విద్యార్థులు వాటితో మమేకమై ముందంజ వేసేందుకు అవకాశాలను కల్పిస్తాయి.

మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్, పబ్లిక్ పాలసీ అధిపతి శ్రీ శివ్‌నాథ్ ఠుక్ రాల్ మాట్లాడుతూ, "మెటా సంస్థ లో మేం ఏఐ, వీఆర్, ఎమ్ఆర్ ల వంటి ఆధునిక సాంకేతికతలను ఉపయోగించి, దేశ ఆర్థిక అభివృద్ధి ఫలితాలు లక్షిత వర్గాలకు చక్కని ప్రయోజనాలను అందించేటట్లుగా చూడటానికి కట్టుబడి ఉన్నాం. నైపుణ్యాభివృద్ధి వ్యవస్థాపక శాఖ (ఎమ్ఎస్‌డీఇ)తో మేం కుదుర్చుకున్న భాగస్వామ్యాలు సాంకేతిక విజ్ఞానానికి, విద్యకు మధ్య గల అంతరానికి వంతెన వేయాలన్న మా నిబద్ధతను నిరూపిస్తున్నాయి. ఓపెన్-సోర్స్ లామా వంటి అధునాతన సాంకేతికతల ఏకీకరణ ద్వారా మేం విద్యార్థులకు సాధికారతను కల్పించడమే కాకుండా విద్యను బోధించే వారితో పాటు వ్యవస్థాపకులకు కూడా- డిజిటల్ మాధ్యమానికే పెద్దపీటను వేస్తున్న ప్రస్తుత ప్రపంచంలో- వారు రాణించడానికి కావలసిన శక్తియుక్తులను వారికి సమకూర్చాలని ధ్యేయంగా పెట్టుకొన్నాం" అని వివరించారు.

దేశంలో నైపుణ్యాల సంపాదన సంబంధిత వ్యవస్థలో 'స్కిల్ ఇండియా డిజిటల్ పోర్టల్' ఒక కీలక పాత్రధారిగా మారింది. లక్షల కొద్దీ విద్యార్థులు ఈ కాలంలో ఉద్యోగాలకు అవసరమైన వివిధ అర్హతలను సంపాదించుకొని వారిని వారు తీర్చిదిద్దుకోవడానికి తగిన పాఠ్యక్రమాలను అనుసరిస్తున్న ప్రస్తుత పరిస్థితులలో, ఈ పోర్టల్ కు ఉన్న ప్రాముఖ్యం పెరిగింది. ఏఐ చాట్ బాట్ ను ప్రవేశపెట్టే క్రమంలో ఎమ్ఎస్‌డీఈ, ఇంకా మెటా లు కోర్సు కంటెంట్ తో విద్యార్థులు ఏ విధంగా ముందు పోతూ, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఎలా సన్నద్ధులు కావాలో అనే విషయంలో ఒక ముఖ్యమైన ముందడుగును వేయబోతున్నాయి. ఉన్నత నైపుణ్య కేంద్రాలను ఏర్పాటు చేయడంలో సాంకేతిక భాగస్వామిగా ఉండే స్కిల్ వెరీ అత్యాధునిక వీఆర్, ఎమ్ఆర్ సంబంధిత వనరులను, పాఠ్య ప్రణాళికలను, సుశిక్షిత వృత్తి నిపుణులను విద్యార్థినీ విద్యార్థులకు, బోధకులకు సమకూర్చనుంది.

క్రమశిక్షణ ఉల్లంఘిస్తే వేటే.. టీపీసీసీ చీఫ్

మెదక్, అక్టోబర్ 15: క్రమశిక్షణ ఉల్లంఘిస్తే వేటు తప్పదని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వార్నింగ్ ఇచ్చారు.

మెదక్ జిల్లా సమీక్ష నిర్వహించిన ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై ఫైర్ అయ్యారు. పార్టీలో క్రమశిక్షణ అనేది చాలా కీలకమన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రజల మద్దతు ప్రభుత్వానికి సంపూర్ణంగా ఉండేలా కృషి చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో మరింత లోతుగా పని చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మనం మరింత గట్టిగా పని చేయాలని సూచించారు.

నియోజకవర్గ ఇన్‌చార్జులు భేషజాలకు పోకుండా కలిసికట్టుగా పనిచేసి మంచి ఫలితాలు తేవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు.

పార్టీలో క్రమశిక్షణ అనేది చాలా కీలకం అన్నారు. క్రమశిక్షణ ఉల్లంఘిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

మెట్రో ట్రెయిన్‌లో ప్రయాణించిన మహిళ సొత్తు మాయం.. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

హైదరాబాద్, అక్టోబర్ 15 : మెట్రోరైల్‌లో ఎక్కిన మహిళబ్యాగులోంచి నగదుతో పాటు బంగారం మాయమయిన సంఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..హనుమకొండలోని నక్కలగుట్ట ప్రాంతానికి చెందిన శోభలత అనే వృద్ధురాలు ఈనెల 10న కంటి పరీక్షల కోసం బంజారాహిల్స్‌లోని ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్‌కు తన సోదరితో కలిసి వచ్చింది. చికిత్స పూర్తయిత తర్వాత సొంతూరుకు వెళ్లే క్రమంలో జూబ్లీహిల్స్ రోడ్ నెం 5లోని మెట్రోస్టేషన్ వద్దకు వచ్చి ట్రైన్ ఎక్కింది. ఉప్పల్ సమీపంలోని ఎన్‌జీఆర్ఐ స్టేషన్‌లో మెట్రో దిగి అక్కడినుంచి బస్సులో హన్మకొండకు వెళ్లిపోయింది.

ఇంటికి వెళ్లిన తర్వాత తన బ్యాగు చూసుకోగా రూ.12వేల నగదుతో పాటు 5గ్రాముల చెవికమ్మలు కనిపించలేదు. తాను జూబ్లీహిల్స్ రోడ్ నెం 5 మెట్రోస్టేషన్‌లో ప్రవేశించినప్పుడు బ్యాగును స్కాన్ చేశారని, దానిలో నగదు ఉన్న విషయాన్ని గుర్తించిన సెక్యూరిటీ సిబ్బంది ఈ విషయాన్ని దొంగలకు చెప్పి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తూ బాధితురాలు హన్మకొండ నుంచి వచ్చి సోమవారం రాత్రి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



రోడ్డుప్రమాదంలో యువతి దుర్మరణం

గుంటూరు జిల్లా ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయపాలెం వద్ద జాతీయ రహదారిపై మంగళవారం మధ్యాహ్నం రోడ్డుప్రమాదం జరిగింది.

ఆగి ఉన్న కారును ఢీకొట్టంతో న్యూటీపై వెళ్తున్న యువతి మరణించింది.

స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని యువతి మృతదేహాన్ని రుద్ర ఛారిటబుల్ ట్రస్ట్ సహకారంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. మృతిచెందిన యువతి పొన్నూరు రోడ్డు చినబజార్ కు చెందిన పర్వీన్ (16) గా పోలీసులు నిర్ధారించారు.

ఆర్ఓబి లపై టీపీసీసీ చీఫ్ మాట్లాడటం హాస్యాస్పదం-ఎంపీ అరవింద్

నిజామాబాద్, అక్టోబర్ 15 : : ఆర్ఓబి నిర్మాణ పనులకై రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో నిధులు మంజూరు చేయక పోవడంతోనే జాప్యం జరుగుతుందని, అవగాహన లేకుండా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడడం హాస్యాస్పదమని ఎంపీ ధర్మ పురి అరవింద్ అన్నారు. 543 పార్లమెంట్లలో అన్నింటి కంటే నిజామాబాద్ పార్లమెంట్ కు ఎక్కువ ఆర్ఓబి లు మంజూరయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఎప్పుడో డిపాజిట్ చేసిందని, కేంద్రం ఎక్కడా నిధులు పెండింగ్ లో పెట్ట లేదన్నారు.

మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ. నా పుణ్యాన కాంగ్రెస్ ఇక్కడ వీక్ అయిందన్నారు. ఏడు ఆర్ఓబిలలో ఒకటి పూర్తయ్యిందన్నారు. రూ.93 కోట్లతో మాధవనగర్ ఆర్ఓబి పనులు ప్రారంభమైతే ఇప్పుడు రూ.120 కోట్లకు చేరిందని గుర్తు చేశారు. మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వ వాటాను తొందరగా మంజూరు చేయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టర్ లకు బిల్లులు ఇవ్వకపోవడంతోనే ఆర్ఓబి పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవస్థను భ్రష్టు పట్టించి పోయిందన్నారు. మహేష్ కుమార్ గౌడ్ ఒక్క ఎన్నికలో కూడా గెలిచిన వ్యక్తి కాదు.. ఆయనకు నిస్థం తెలియదన్నారు. కౌన్సిలర్ గా కూడా గెలవలేని మహేష్ కుమార్ గౌడ్..తమపై మాట్లాడడం ఏమిటని ఎద్దేవా చేశారు.

అడవి మామిడిపల్లి నిర్మాణ పనులకు కేంద్ర నిధులు ఎప్పుడో వచ్చాయని ఇప్ప టివరకు రాష్ట్ర ప్రభుత్వం నయా పైసా కూడా ఇవ్వలేదని ధర్మపురి అరవింద్ తెలిపారు. నిర్మాణ పనులకు సంబంధించి సకాలంలో రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతోనే ఆర్ఓ బి నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయన్నారు. అడవి మామిడిపల్లి ఆర్ఓబి నిర్మాణ పనులకు సంబంధించి ఒక నెల రోజులు పూర్తి సమయాన్ని కేటాయించి ట్రాఫిక్ ను డైవర్ట్ చేస్తే నిర్మా ణ పనులు పూర్తి చేస్తానని సదరు కాంట్రాక్టర్ చెప్పినట్లు ఎంపీ ధర్మపురి అరవింద్ తెలిపారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ తో చర్చిస్తామన్నారు.

విదురనీతి శతకం

(సంస్కృత మహాభారతాంతర్గత విదురనీతి నుండి ఎన్నిక చేసిన శ్లోకాలకు తెనిగింపు.)

-హెచ్.ఆర్.చంద్రం
9493248053

మనసులోని మర్మమును, చేయబూనిన
పనిని పరుల కెరుక పరచకుండ
పూర్తిచేసి చూపు పురుషుండె ప్రాజ్ఞు డౌ
విశ్వ వినుత రీతి విదురనీతి

తాహ తెరిగి చేయ దలపెట్టు నెదియైన
మొదలుపెట్టె నేని పూర్తిచేయు
ఆపదు పని ప్రాజ్ఞు డాటంక మెదురైన
విశ్వ వినుత రీతి విదురనీతి

ఎదుటి వారు చెప్పునది లెస్సగ వినును
తలను దూర్చబో డితరుల పనుల
ప్రాజ్ఞు డైనవాని వర్తనం బిది కదా
విశ్వ వినుత రీతి విదురనీతి

తగనిదాని కొరకు తంటాలు పడబోడు
నష్ట వస్తువులకు కష్టపడడు
బెగడు పడడు సూ వివేకి ఆపద వేళ
విశ్వ వినుత రీతి విదురనీతి

మనసు నదపు నుంచి, మును మంచిచెడు లెంచి
మొదలుపెట్టు పనిని పూర్తిచేయు,
నట్టి కార్యశీలు డాదర్శవంతుడు
విశ్వ వినుత రీతి విదురనీతి

పొగడినపుడు పొంగిపోవక, అవమాన
పరచినపుడు దుఃఖపడక, లోతు
మడుగు వోలె కలతపడకుండు ప్రాజ్ఞుడు
విశ్వ వినుత రీతి విదురనీతి

జ్ఞానహీను డయ్యు గర్వించు, నిరుపేద
యయ్యు పొందగోరు నధిక సుఖము,
అల్పు డయ్యు మేళు లాశించు మూఢుడు
విశ్వ వినుత రీతి విదురనీతి

వదలి సొంత పనులు, పరవారి పనులలో
తలను దూర్చు, స్నేహితులను చెరచు
నట్టి వాడు మూర్ఖు డనబడు లోకాన
విశ్వ వినుత రీతి విదురనీతి

చేరదీయు తగని వారిని, తగు వారి
విడచివేయు, గొడవపడును తనను
మించువారి తోడ మిడిసి మూఢాత్ముడు
విశ్వ వినుత రీతి విదురనీతి

మిత్రుగా దలంచు శత్రుని, శత్రుగా
నెంచి మిత్రవరుని కించపరచు;
మూఢు డెపుడు చెడుకు మొగ్గుచూపుచు నుండు
విశ్వ వినుత రీతి విదురనీతి

అన్ని పనులయందు ఆలస్యమును, జంకు,
తనదు పనుల నొరుల కనుపు గుణము
పొసగు నిట్టి వెల్ల మూఢ లక్షణములై
విశ్వ వినుత రీతి విదురనీతి

పిలువకుండ బోవు పేరంటముల, కొరు
లడుగకుండ నుడువు నవియు నివియు,
నమ్మరాని వాని నమ్ము మూఢ నరుడు
విశ్వ వినుత రీతి విదురనీతి

ఎవడు తప్పుచేసి ఇతరులపై ద్రోయు,
పరుల దిట్టు తనకు బలము లేమి,
తప్పకుండ మూఢతము డాత డగు గాక
విశ్వ వినుత రీతి విదురనీతి

ఆస్తి యుండు గాక, అధికారమును నుండు
గాక, విద్య యుండు గాక, అవ్వి
గర్వ కారణములు కావు పండితునకు
విశ్వ వినుత రీతి విదురనీతి

ఆస్తిపాస్తు లున్న అనుభవించ దగును
ఆదరించుచుండి ఆశ్రితులను,
కాని యెడల వాడు కఠినాత్ము డనబడు
విశ్వ వినుత రీతి విదురనీతి

విడువబడిన మేటి విలుకాని బాణము
తగులవచ్చు, గురిని తప్పవచ్చు;
కాని నిష్ఫలమ్ము కాదు కోవిదు చేత
విశ్వ వినుత రీతి విదురనీతి

బాణ హతి నొకండు పడును, విష ప్రయో-
గమున నొకడు చచ్చుగాని, రాజ-
కీయ విప్లవమున క్షితి క్రిందు మీ దగు
విశ్వ వినుత రీతి విదురనీతి

క్షమను లోప మనుట సరికాదు, బల మద్ది;
వరము దుర్బలులకు; బలయుతులకు
వెలయు నదియ చూడ పెట్టని తెడ వౌచు
విశ్వ వినుత రీతి విదురనీతి

సహనపరుని జూచి జమకట్టు లోకము
చేతకాని వారి జాతిలోన;
కాని సహన మెపుడు కాబోదు లోపము
విశ్వ వినుత రీతి విదురనీతి

లేదు క్షమ కసాధ్య మేదియు లోకాన,
క్షమ జయించగలదు సర్వ జగతి;
శాంతి ఖడ్గధారి సరి జోడు లెవ్వరు?
విశ్వ వినుత రీతి విదురనీతి

దుష్ట వర్తనులకు దూరస్థ దగుటయు,
పరుష వాక్యములను పలుక కునికి
పురుషు నుత్తమునిగ పరిగణింపగ జేయు
విశ్వ వినుత రీతి విదురనీతి

చేయకుండ పనులు చెడును సంసారి, స-
న్యాసి చెడును ప్రతిది పూసికొనుచు;
కాని పనుల వలన రాణింపు కనరాదు
విశ్వ వినుత రీతి విదురనీతి

చెల్లియుండి యెవడు సైరించు, నర్థికి
బెట్టు కలుగు దాని ప్రేమతోడ,
నతడు పుణ్యపురుషు డని పెద్దలందురు
విశ్వ వినుత రీతి విదురనీతి

న్యాయ మార్గమందు నార్జించు ద్రవ్య మ-
పాత్రులకు నొసంగి, పాత్రులకు నొ-
సంగ కున్న కీడు సంప్రాప్తమౌ రెంట
విశ్వ వినుత రీతి విదురనీతి

తప్పకుండ నుండు తర-తమ భేదాలు
మనుజులందు, వాని ననుసరించి
పనుల నప్పగింప ఫలితాలు బాగుండు
విశ్వ వినుత రీతి విదురనీతి

పరుల సొత్తు గొనుట, పర దారతో పొందు-
సేత, హితుని దవ్వు చేసికొనుట
నాశ కారకాలు నరున కీ మూడును
విశ్వ వినుత రీతి విదురనీతి

పనుల గలసి చేయు పంచేంద్రియమ్ములు,
అందు నొకటి ఛిద్రమైన, నరుడు
ఓటి పాత్ర వోలె నుండు నాపై నింక
విశ్వ వినుత రీతి విదురనీతి

దీర్ఘనిద్ర, తంద్ర,దీర్ఘ సూత్రత, క్రోధ,
మలసత, భయ మనెడి ఆరు దోష-
ములను విడువకున్న కలుగబో దభివృద్ధి
విశ్వ వినుత రీతి విదురనీతి
(తంద్ర=సోమరితనం; దీర్ఘసూత్రత=పనులు నిదానంగా చేయటం)

తగ్గుమొగము పట్టు తగ వెగదోయ, డ-
కార్యకర్త కాడు, కాడు గర్వి,
దైన్య మెరుగ-దతడె ధర నార్యశీలుడు
విశ్వ వినుత రీతి విదురనీతి

పొంగిపోడు స్వసుఖమునకు, పరుల దుఃఖ-
మునకు సంతసించబోడు, దాన
మొసగి వగవ-దతడె యొప్పు సత్పురుషుడై
విశ్వ వినుత రీతి విదురనీతి

నెరపు సములతోడ నెయ్యంబు, వియ్యంబు,
అనుగమించు సుగుణమణుల గూడి,
అందు సత్ఫలమ్ము లతని యత్నము లెల్ల
విశ్వ వినుత రీతి విదురనీతి

శ్రితుల కిడి భుజించు, మితము తిండియు నిద్ర,
అపరిమితము విధులయందు శ్రద్ధ,
అడిగెనేని శత్రువైన నిచ్చును జ్ఞాని
విశ్వ వినుత రీతి విదురనీతి

తాను మేలుసేయ దలచిన వారికి
అడుగకున్న, మంచిచెడుల వితము
విప్పి చెప్పదగును వివరించి తప్పక
విశ్వ వినుత రీతి విదురనీతి

కార్యసిద్ధి కొరకు కపట వర్తనమున
తమకు తగని దొడ్డిదారులందు
మనసు నిలుపబోరు మాన్యు లేనాడును
విశ్వ వినుత రీతి విదురనీతి

నేర్పుతోడ తాను నిర్వహించిన కార్య-
ములను కొన్ని యెడల ఫలము లీవు;
అంతమాత్ర నరుడు చింతింప పనిలేదు
విశ్వ వినుత రీతి విదురనీతి

కార్య మొకటి చేయగా బూనుకొను నప్పు
డానుపాను లరసి, ఆచి తూచి
ముందు కరుగ వలయు, తొందరపడ రాదు
విశ్వ వినుత రీతి విదురనీతి

ముసలితనము రూపమును చెరచిన భంగి
ఆస్తి దొలగజేయు నవినయమ్ము
కాన కలిమి కలుగ గర్వియై చనరాదు
విశ్వ వినుత రీతి విదురనీతి

ఎరకు ఆసజెంది యెగబడి దిగమ్రింగు
చేప గాలమునకు చిక్కునటుల
లోభపడెడు వాని లోగొను కష్టాలు
విశ్వ వినుత రీతి విదురనీతి

అడ్డమైన గడ్డి నాశించి, యెగబడి
తినుట వెర్రితనము, తనకు హితము
గూర్చునట్టి దాని గొనుట యుక్తం బౌను
విశ్వ వినుత రీతి విదురనీతి

పసరు పిందె ద్రెంప రసమెట్లు సిద్ధించు?
విత్తనములు మొలక లెత్తబోవు;
అద నెరింగి చేయ నందు సత్ఫలములు
విశ్వ వినుత రీతి విదురనీతి

పూలు కందకుండ నే లీల తుమ్మెద
లానగలవొ మధువు నట్లె ప్రభుత
ప్రజలు నొవ్వకుండ పన్ను గైకొన వలె
విశ్వ వినుత రీతి విదురనీతి

ఫలితముల గురించి బాగుగా తర్కించి
పనులు మొదలుపెట్టవలయు గాని
తగని వాని గూర్చి తలపెట్టనే రాదు
విశ్వ వినుత రీతి విదురనీతి

ఎన్నటికిని ఫలిత మాయజాలని కార్య-
ములను నరుడు చేయబూన నేల?
వాని యత్న మెల్ల వ్యర్థమే యౌగాద!
విశ్వ వినుత రీతి విదురనీతి

ఆసచేతు రెట్టు లసమర్థుని ప్రజలు
పాలకునిగ, తమకు నేలికగను?
షండు నెవతె కోరు పెండలియాడంగ?
విశ్వ వినుత రీతి విదురనీతి

యత్నమునకు మించి అధిక ఫలము నిచ్చు-
నట్టి పనులు ప్రాజ్ఞుడైన వాడు
కాలయాపనమ్ము కాకుండ మొదలిడు
విశ్వ వినుత రీతి విదురనీతి

మనసు-మాట-చూపు-పని ప్రసన్నము కాగ
పరుల నెవడు తృప్తిపరచ గలడొ
అట్టి వాని లోక మాదరించక యున్నె?
విశ్వ వినుత రీతి విదురనీతి

పరిగె యేరుకొనెడి పగిది సూక్తుల, సుకృ-
తముల సేకరించి తగ నట నట,
నరుడు ధీరు డగుచు నడుచుకోవలె గాక!
విశ్వ వినుత రీతి విదురనీతి

పరుల భోగ-భాగ్య-వంశ-రూపాదుల
చూడలేక యెవ డసూయపడునొ
వాడు మాయరోగ పీడితుడౌ సదా!
విశ్వ వినుత రీతి విదురనీతి

ధనము-విద్య-వంశ ఘనత దుర్జనుల క-
హమ్ము బెంచు, నవియె అడకువయును
వినయ వర్తనమ్ము పెంచు సజ్జనులకు
విశ్వ వినుత రీతి విదురనీతి

శీలమే ప్రధాన మీ లోకమందున,
ధనము గాని, బంధు జనము గాని
శీల హీనునకును మేలు గూర్చగ లేవు
విశ్వ వినుత రీతి విదురనీతి

కడుపు కాలు వాడు కుడిచి సంతృప్తుడౌ,
నాకలి రుచి పెంచు నన్నమునకు;
నిట్టి యనుభనమ్ము నెరుగరు కలవారు
విశ్వ వినుత రీతి విదురనీతి

కడుపు నిండ తినిన కలవారి కరుగదు
పేద కరిగిపోవు నేది తినిన
ఈ ప్రపంచమందు నివి రెండు వింతలు!
విశ్వ వినుత రీతి విదురనీతి

బ్రతుకు తెరువు లేమి భయపెట్టు నధముల
మరణ మన్న భయము మధ్యములకు
అవని నుత్తములకు నవమాన భయ మెచ్చు
విశ్వ వినుత రీతి విదురనీతి

అగును రథము దేహ, మశ్వమ్ము లింద్రియ-
మ్ములు, నియంత మనసు పురుషునకును;
అప్రమత్త రథికుడై ధీరుడు చెలంగు
విశ్వ వినుత రీతి విదురనీతి

అర్థయుక్తముగను, ఆకట్టుకొనునట్లు
పల్కు టెవరి తరము బహు సమయము?
ఆచి తూచి పల్కు టత్యంత కష్టము!
విశ్వ వినుత రీతి విదురనీతి

మాట మంచితనము మన్నన గల్పించు
నోటి దురుసుతనము చేటు దెచ్చు
మాట జారెనేని మరలింప శక్యమా?
విశ్వ వినుత రీతి విదురనీతి

మేన గుచ్చుకొన్న బాణాల నెటులైన
పెరుకవచ్చు గాని, పెరుక తరమె
మదిని నాటుకొన్న మాటల ఈటెలు?
విశ్వ వినుత రీతి విదురనీతి

చేటు కాలమందు చెడు మాటలే నచ్చు
ననుచితంపు పనుల మనసు మెచ్చు
తప్పు లెల్ల తనకు నొప్పులై కనిపించు
విశ్వ వినుత రీతి విదురనీతి

సర్వ తీర్థములను స్నానమాడుటయును
సర్వభూత సమత సమము లైన
భూతసమత వైపె మొగ్గుచూపును ముల్లు
విశ్వ వినుత రీతి విదురనీతి

కీర్తి యెంతవరకు గుర్తింపబడుచుండు
నంత వరకు నాత డమరు డగును
కీర్తికాయమునకు కీడు వాటిల్లదు
విశ్వ వినుత రీతి విదురనీతి

సందియమ్ము లేదు, సంకల్పమును బట్టి
కార్యసిద్ధి పొందగలదు నరుడు;
మంచి కోరుకొనుట మానవ ధర్మము
విశ్వ వినుత రీతి విదురనీతి

సత్ప్రవర్తనమ్ము సంప దీయగ, వృద్ధి
చేయు ప్రతిభ, రక్ష సేయు నేర్పు,
నిగ్రహమ్ము దాని నిలదొక్కకొన జేయు
విశ్వ వినుత రీతి విదురనీతి

రేయి కొరకు పవలు, రేపు కోసము మాపు,
వార్ధకమ్ము గూర్చి వయసునందె
జాగు లేక నరుడు జాగ్రత్త పడవలె
విశ్వ వినుత రీతి విదురనీతి

రుషుల, నదుల, వర పురుషుల పుట్టుకలకు
మూల మెవ్వ డెరుగజాలు? నెరుగ
గోరు గాని, తెలుసుకొను వాడు కనరాడు!
విశ్వ వినుత రీతి విదురనీతి

పండితుండు, శూరవరుడు, సేవాధర్మ
మెరిగియున్న యట్టి నరుడు భువిని
సత్ఫలమ్ము లంది సంతుష్టు లగుదురు
విశ్వ వినుత రీతి విదురనీతి

ఒకరి వెంటనంటి యున్నవా డతనికి
వశ్య డగుట వింత వార్త కాదు;
కాన సజ్జనులనె తా నెన్నుకోవలె
విశ్వ వినుత రీతి విదురనీతి

సర్వజన హితుండు, సత్యవాదియు, దాంతు
డెపుడు కోర డశుభ మెవ్వరికిని;
ఒరుల నొవ్వబలుక దుత్తమ పురుషుడు
విశ్వ వినుత రీతి విదురనీతి

ప్రాకులాడబోడు పనికిమాలిన దాని,
కొరుల లోటుపాటు లెరుగగలడు;
మాట తప్పకుండు మధ్యమ పురుషుడు
విశ్వ వినుత రీతి విదురనీతి

తనను తానె నమ్మ, దనుభవజ్ఞులు చెప్పు
మంచియైన విని గ్రహించబోడు;
ఆప్త వాక్యములను ఆలించ దధముడు
విశ్వ వినుత రీతి విదురనీతి

చేరి ఉత్తములనె సేవించవలె, తప్ప-
నపుడు మధ్యములను, అంతె గాని
అధము గొల్వగూడ దవసర మెంతున్న
విశ్వ వినుత రీతి విదురనీతి

చదువు సంపదలును,సత్ప్రవర్తన గల్గు
పురుషు లున్న కులము పొల్పుమీరు;
గుణము లేనిచోట కుల మెన్నికకు రాదు
విశ్వ వినుత రీతి విదురనీతి

ధనవిహీను లయ్యు గుణవంతు లైనచో
వారి వంశమునకు పేరు వచ్చు,
గౌరవమ్ము హెచ్చు, ఘనకీర్తి గనవచ్చు
విశ్వ వినుత రీతి విదురనీతి

ధనము వచ్చు-పోవు, ధనహీను డల్పుడే?
వృత్త హీను డగును మృతసముండు;
కాన నడవడికను కాపాడుకొనవలె
విశ్వ వినుత రీతి విదురనీతి

ప్రాణమిత్రు డైన, బంధువు కాకున్న
బంధుసము డనంగ వచ్చు నతని;
అతడె హితుడు, తగు సహాయకుడును గూడ
విశ్వ వినుత రీతి విదురనీతి

గాలివాటు బట్టి కదలు మేఘ మ్మట్లు
నిలుక డెరుగబోదు ఖలుని బుద్ధి;
ఎవ్వ డెరుగు నద్ది యెపు డెట్టు లుండునో?
విశ్వ వినుత రీతి విదురనీతి

వగపు వలన తరుగు బలము, రూపము చెడు,
వగచిన మతి తప్పు, వచ్చు తెగులు;
వగ పనర్థకరము, తగ దది నరులకు
విశ్వ వినుత రీతి విదురనీతి

భయము తొలగు బుద్ధిబలముచే, గురు సేవ
జ్ఞాన మిచ్చు, తపము ఘనత బెంచు,
శాంతి నొసగు ధ్యానసంస్థితి నరునకు
విశ్వ వినుత రీతి విదురనీతి

ప్రియము పలుకువారు వేవేలు లోకాన,
కాని, అరుదు మేలు గలుగజేయు
నప్రియంపు మాట అనువారు వినువారు
విశ్వ వినుత రీతి విదురనీతి

కులము కొరకు నొకని, కుల మూరికై, దేశ
భద్రతకును నూరు వదలవచ్చు;
స్వీయరక్షకై త్యజించవ చ్చెదియైన!
విశ్వ వినుత రీతి విదురనీతి

తెలియ వచ్చుచుండె తొలినాళ్ల నుండియు
ద్యూతకర్మ వైర(పాప)హేతు వనుచు,
గాన వేడుకకును గనగూడ దటువైపు
విశ్వ వినుత రీతి విదురనీతి

భృత్య లనవరతము విశ్వాసపాత్రులై
తనను భక్తి గొలువ, తాను వారి
నాదరించుచుండి ఆకట్టుకొనవలె
విశ్వ వినుత రీతి విదురనీతి

దుష్టు డితరులందు దోషాలె వెదకును,
గుణము లరయ; దుత్తమునకు పరుల-
లోని మంచి, స్వీయ లోపాలు కనిపించు
విశ్వ వినుత రీతి విదురనీతి

గౌరవించ దగిన వారు స్త్రీ, లింగ్లకు
వెలుగు నిచ్చు దీపములును, సిరులు;
వారి మహిమ లెరిగి వర్తించవలె గాద!
విశ్వ వినుత రీతి విదురనీతి

సమయమునకు తగని సంభాషణము మెప్పు
పొందబోదు, పరువుపోవు గాని;
వక్త(వ్యక్తి) గొప్పదనము పనిచేయ దక్కడ!
విశ్వ వినుత రీతి విదురనీతి

గుణము వలన నొకడు, ధనముచే నొక్కడు
గొప్పవా రగుదురు; గుణము లేని
ధనము గలుగువాని కొనియాడ పనిలేదు
విశ్వ వినుత రీతి విదురనీతి

సజ్జనుండు, వినయ సంపన్ను డితరుల
కెట్టి పీడ కలుగు టిష్టపడడు;
పీడ స్వల్పమును ఉపేక్ష చేయగలేడు
విశ్వ వినుత రీతి విదురనీతి

పరుల నిందజేసి పరితుష్టు లగువారు
పరుల దుఃఖపెట్టు పనుల కొరకు,
తగవు లొదవజేయ తపియించు చుందురు
విశ్వ వినుత రీతి విదురనీతి

జరిగినేని చిన్ని పొరపాటు తనపట్ల
ఓపి నీచు డూరకుండ, దట్టి
వానితోడి పొందు వర్జించవలె వేగ
విశ్వ వినుత రీతి విదురనీతి

పేదవాని, రోగ పీడితు, దీనుని
ఆదరించ వలయు నయినవారు;
అపుడె వారి వృద్ధి నాసింతు రందరు
విశ్వ వినుత రీతి విదురనీతి

ఆశ్రయించి ధనికుడైన జ్ఞాతిని, మోస-
గించి, కడకు వాని ముంచు వాని
పోల్చవలయు విషము పూసిన ములికితో
విశ్వ వినుత రీతి విదురనీతి

మరణశయ్య పైన పరితపించగ జేయు
పనుల నెరిగి మానుకొనుట లెస్స;
జగతి జీవితము అశాశ్వతమే కదా!
విశ్వ వినుత రీతి విదురనీతి

తప్పు జరుగకుండ తప్పించుకొన గల్గు
టెవరి తరము? తప్పు నెరిగి, ఉచిత-
రీతి మసలుకొనుట నీతిమంతుల పని
విశ్వ వినుత రీతి విదురనీతి

పెద్దవారు చెప్పు సుద్దుల నాలించి
మంచిచెడుల నెల్ల మది దలంచి
ఆచరించువాని కందు సత్ఫలములు
విశ్వ వినుత రీతి విదురనీతి

ఆచరించువార లసమర్థు లైనను,
చాలినంత గ్రహణశక్తి లేమి
నిరుపయోగ మగును గరపిన హితబోధ
విశ్వ వినుత రీతి విదురనీతి

పాప పంకమందు పడి కూరుకొనిపోయి
అందె పొరలుచుండు మందబుద్ధి,
పాపకర్మ మాని వర్ధిల్లు గుణశాలి
విశ్వ వినుత రీతి విదురనీతి

శాస్త్ర మెరుగకుండ, సద్గురు కృప పొంద-
కుండ, నొకడు బుద్ధికుశలు డయ్యు,
ధర్మసూక్ష్మ మరయ దక్షుడు కాలేడు
విశ్వ వినుత రీతి విదురనీతి

కడలి బడిన దినుసు, ఖలునకు హితబోధ,
ఆత్మదృష్టి లేనియట్టి విద్య,
అగ్ని బడని హుతము వ్యర్థముల్ గావెట్లు?
విశ్వ వినుత రీతి విదురనీతి

పుట్టి పెరుగు చోటు, భోజన భోగాలు,
వస్త్ర ధారణమ్ము, వర్తనమ్ము
బట్టి తెలియవచ్చు వంశ మర్యాదలు
విశ్వ వినుత రీతి విదురనీతి

కామ్యవస్తు వొకటి కంటిలో బడిన ని-
స్సంగునకును మనసు సంచలించు
ననిన భోగాలసురని గూర్చి అననేల?
విశ్వ వినుత రీతి విదురనీతి

మనసులు కలసి అరమరికలు లేకుండ,
శక్తి-యుక్తులందు సామ్య ముండు
నట్టివారి మైత్రి కెట్టి ఆపద రాదు
విశ్వ వినుత రీతి విదురనీతి

ఇంద్రియముల నిగ్రహించుట కష్టమౌ,
నైన, నదవు దప్పిరేని, వార
లెంతవార లైన చింతలు తప్పవు
విశ్వ వినుత రీతి విదురనీతి

పాత తప్పిదములు, వర్తమాన స్థితి,
మీదు కాలగతి సమీక్ష చేసి
నడుచుకొన్న వాడు నష్టపో డేనాడు
విశ్వ వినుత రీతి విదురనీతి

మనసు-మాట-చేత మనిషి కెద్దానిపై
లగ్న మగునొ, అదియె లాగ నతని;
కాన మంచి యొకటె కాంక్షించవలె నెప్డు
విశ్వ వినుత రీతి విదురనీతి

నిత్య యత్నరతుడు, నిర్వేద రహితుడు
శుభ ఫలాల నందు, సుఖము నొందు;
యత్నపరు డొకండె అభివృద్ధి గాంచును
విశ్వ వినుత రీతి విదురనీతి

క్షమ వహించ దగు నశక్తుడు సర్వత్ర,
ఉచిత మెరిగి శక్తు డోర్వ వలయు;
క్షమయె శ్రేష్ఠ మగును సమదృష్టులకు నెందు
విశ్వ వినుత రీతి విదురనీతి

అనుభవించ వచ్చు మనుజుడు సుఖముల
ధర్మ మార్గ మెపుడు దప్పకుండ;
పరుల మెప్పు కొరకు వలదు ప్రతాదులు
విశ్వ వినుత రీతి విదురనీతి

ఆర్జవమ్ము గలిగి, అణకువగా నుండు
వాని చేతకాని వాడటంచు
అలసుచేసి దుష్టు లదలించు చుందురు
విశ్వ వినుత రీతి విదురనీతి

తనకు నచ్చనట్టి పని యొరులకు జేయ-
కునికి పరమధర్మ మనగ బరగు;
ధర్మ మన్య మొండు ధరణిలో గనరాదు
విశ్వ వినుత రీతి విదురనీతి

తృప్తిపరచ జాల వీ భువి నున్న సం-
పదలు సర్వ మొక్క మనిషి నైన!
ఆశ లుడుగ రెట్టు లది యెరింగిన వారు?
విశ్వ వినుత రీతి విదురనీతి

సుఖము కొరకు విద్య, సుఖము విద్య కొరకు
వదల వలయు; రెండు కుదురబోవు;
వీడకున్న సుఖము కాదు సద్విద్యార్థి
విశ్వ వినుత రీతి విదురనీతి

పొందలేరు శోకమున కోరుకొన్నది,
ఒడలు చెడును, తృప్తినొందు వైరి;
కాన శోక ముడుపగా నొప్పు నేరికి
విశ్వ వినుత రీతి విదురనీతి

ఎట్టులైన కూడబెట్టవచ్చు ధనము,
సాధ్యపడదు శీలసంప దట్లు;
ధనము శీలమునకు తగదు పోలిక చెప్ప
విశ్వ వినుత రీతి విదురనీతి

నిమిషమైన బుద్ధి నిలుకడ లేకుండ
సంచరించునట్టి చపలచిత్తు
నాప్త మిత్రులైన అంటి యుండగలేరు
విశ్వ వినుత రీతి విదురనీతి

ఆస్తిపరుడు మరియు ఆరోగ్యవంతుడై
యున్నవాని కన్న మిన్న యెవడు?
ఎంచ దీర్ఘరోగి మృతకల్పుడే కదా!
విశ్వ వినుత రీతి విదురనీతి
గరువపోతుతనము, దురభిమానము, నుబ్బు,
సిగ్గుమాలి యునికి, అగ్గలంపు
కోప మున్నవాడు గుణవంతు డగు నెట్లు?
విశ్వ వినుత రీతి విదురనీతి

ధర్మనిరతి చేత దక్కు శ్రేయ, మహింస
వలని సుఖము, నోర్మికలిమి శాంతి,
చదు వొసంగు తృప్తి సాటిలేనివి సుమ్ము
విశ్వ వినుత రీతి విదురనీతి

పైతృకముగ నందివచ్చిన సంపద
ఖలుని చెంత చిరము నిలుచు నెట్లు?
చెదిరిపోదె ఘనము చెలరేగ పెనుగాలి?
విశ్వ వినుత రీతి విదురనీతి

బాలుడైన, పిచ్చివాడైన-పల్కిన
మంచిమాట స్వీకరించ దగును;
మట్టిలోన దొరకు మాణిక్యములు గాద!
విశ్వ వినుత రీతి విదురనీతి

సుమతి ఆదుకొనును సుమతి నక్కరలందు,
ఆదుకొనును కుమతినైన సుమతి;
కుమతి యెన్న దాదుకొనబోడు సుమతిని
విశ్వ వినుత రీతి విదురనీతి

తన మనస్సె శత్రు వని యెంచుకొనువాడు
మొదట దాని గెలువ బూను, పిదప
బాహ్యశత్రుగణము పైబడి సాధించు
విశ్వ వినుత రీతి విదురనీతి

అలవికాని అశ్వములు సారథిని ద్రోయు
భంగి నిగ్రహింపబడని మనసు,
నింద్రియములు నరుని నిబ్బందులను ముంచు
విశ్వ వినుత రీతి విదురనీతి

అగును గాక పురుషు డైశ్వర్యవంతుడు,
ఇంద్రియముల నిగ్రహింపడేని
అతడు నష్టపోవు నైశ్వర్య మద్దాన
విశ్వ వినుత రీతి విదురనీతి

బయట కురుకు ఝషము వల కళ్లు కొరికి, కా-
మంబు క్రోధ మటులె మాయచేసి
జనుల చెరచు క్షణ మజాగ్రత్తగా నున్న!
విశ్వ వినుత రీతి విదురనీతి

పాప మెరుగకున్న, పాపుల గూడిన
పాప ఫలము లంటు;పచ్చగడ్డి
యెండుగడ్డి గలసి యుండిన దగ్ధమౌ!
విశ్వ వినుత రీతి విదురనీతి

సూటిపోటి మాట లీటెలై యెద నాట
నంతులేని దుఃఖ మాపహిల్లు;
కనుక నట్టి మాట లనగూడ దితరుల
విశ్వ వినుత రీతి విదురనీతి

న్యాయ-ధర్మ నిరతులౌ పెద్ద లున్నట్టి
సభలె సభలు, మంచి జరుగు నందు;
ఫలము గలుగు చోట సత్య మదృశ్యమౌ
విశ్వ వినుత రీతి విదురనీతి

సుకృత నిరతి బుద్ధి వికసింపజేయును,
బుద్ధి కుశలుడైన పుణ్యశీలి
ధర్మమార్గ మెట్లు తప్పిపోజాలును?
విశ్వ వినుత రీతి విదురనీతి

దాచలేదు సూ అధర్మ సంపాదన
దోషముల చిరంబు, తొలగజేయు
పొందియున్న పూర్వ పుణ్యఫలములను
విశ్వ వినుత రీతి విదురనీతి

సజ్జనులను గురులు శాసించ గలరు, దు-
ర్జనుల నణచు రాజ శాసనములు,
భంగపరుచు యముడు ప్రచ్ఛన్న పాపుల
విశ్వ వినుత రీతి విదురనీతి

ఎదిరి నడతబట్టి బదులీయ దగు, మోస-
గాళ్ల, సజ్జనులను గని, గణించి
వారి వారి పట్ల వర్తించవలె నట్లె
విశ్వ వినుత రీతి విదురనీతి

అప్రియమ్ము-ప్రియము ననకుండ, మేల్సేయు
నట్టి మాట లప్రియమ్ము లైన
మానకుండ జెప్పు మాన్యుడౌ హితకారి
విశ్వ వినుత రీతి విదురనీతి

ఆజ్ఞ సరకుగొనక, యజమాని నెదిరించి,
వాదులాడి, తనదు ప్రతిభ జూప
నెంచు సేవకుని భరించజాలు నెవడు?
విశ్వ వినుత రీతి విదురనీతి

కాల్చి బూదిసేయ గల్గు తేజశ్శక్తి
యున్న నిప్పు. కట్టె నుండు నణగి;
రెచ్చగొట్ట ప్రజ్వరిల్లి నాల్కలు సాచు
విశ్వ వినుత రీతి విదురనీతి

ఎగ్గుసేయు వాని కే రీతిగానైన
బుద్ధిచెప్ప గలడు బుద్ధిశాలి;
అట్టివారి జోలి కరుగకుండుట లెస్స
విశ్వ వినుత రీతి విదురనీతి

శ్రేష్ఠకర్మ లాచరించి శుభఫలము
లందవచ్చు, వాని నాచరించ
కుందురేని తుదిని కుందక తప్పదు
విశ్వ వినుత రీతి విదురనీతి

కావు కారణములు కలిమి-లేములకు బు-
ద్ధి కుశలతయు, జడత; ధీరు డెరుగు
దేశ-కాల గతుల, తెలియలే డజ్ఞుడు
విశ్వ వినుత రీతి విదురనీతి

కలుగ దానగుణము, కట్టుబాట్లను గౌర-
వించు నడత, మాట మంచితనము
నెల్లవార లతని నెట్లు మెచ్చక యుండ్రు?
విశ్వ వినుత రీతి విదురనీతి

తనకు మేలుసేయ దక్షులౌ మాన్యుల
మంచినే సతతము నెంచుచుండి
దేవతలుగ వారి సేవించుకొన వలె
విశ్వ వినుత రీతి విదురనీతి

అక్కరలకు వచ్చి ఆదుకొంద్రు పరోప-
కార గుణము గలుగు వార, లట్లు
కాక పనుల జెరచు కాలహర్తలు నుండ్రు
విశ్వ వినుత రీతి విదురనీతి

స్తోత్ర పాఠకుండు, జూదరి, వెలయాలు
పొగడుచుండు రెవని నగణితముగ,
నట్టివాడు మాన్య డగుట సందేహమే!
విశ్వ వినుత రీతి విదురనీతి

సుగుణవంతు డయ్యు వెగటు పుట్టించును
నచ్చనట్టి వాడు, నచ్చు వాడు
గుణము లెట్టు లున్న కొనియాడబడు నెప్డు
విశ్వ వినుత రీతి విదురనీతి

ప్రీతితోడి పలుకరింపులు, సహపంక్తి
భోజనములు బంధువులకు తగును;
వైరగుణము వల్ల బంధుత్వములు చెడు
విశ్వ వినుత రీతి విదురనీతి

మంచి చేయగలరు, ముంచివేయ గలరు
జ్ఞాతు లెల్ల రొక్క రీతి గాదు;
వ్యక్తిగతములై ప్రవర్తనల్ వర్ధిల్లు
విశ్వ వినుత రీతి విదురనీతి

కట్టెలందు బెట్టి కాల్చిన పురుషుని
వెంబడించు విడక స్వీయకర్మ;
కాన ధర్మనిరతి కలిగియుండుట లెస్స
విశ్వ వినుత రీతి విదురనీతి

వయసు-శీల-మనుభవము గల్గు శ్రేయోభి-
లాషితోడ నవసరములయందు
సంప్రదించు నెడల సత్ఫలములు దక్కు
విశ్వ వినుత రీతి విదురనీతి

మన సెరింగి మసలుకొనువాడు, హితవరి,
ఓర్పు-నేర్పు-సుగుణ ముండి, బుద్ధి-
కుశలుడైన సేవకుడు దుర్లభుడు గదా!
విశ్వ వినుత రీతి విదురనీతి

బ్రతుకు తెరువు చూపవలె పుత్రులకు, పుత్రి-
కలకు తగిన వరుల కట్టబెట్ట-
వలయు; నివ్వి బాధ్యతలు కన్నవారికి
విశ్వ వినుత రీతి విదురనీతి

తగవుబెట్టుకొన్న తనను మించిన వాని
తోడ, మిన్నకుండబోడు వాడు;
చావుదెబ్బ కొట్టు జాగ్రత్తపడ కున్న
విశ్వ వినుత రీతి విదురనీతి

పుట్టు కెట్టిదైన, బుద్ధి బాగున్నచో
వాని మించు గొప్పవాడు లేడు;
కులము గొప్ప కాదు, గుణమే ప్రధానము
విశ్వ వినుత రీతి విదురనీతి

అతిశయించెనేని వ్రత-శౌర్య-ప్ర-జ్ఞాభి
మాన-దాన విధులు, మంచితనము
భయముజెంది లక్ష్మి పరుగిడు నటనుండి
విశ్వ వినుత రీతి విదురనీతి

బ్రతు కశాశ్వతమ్ము! రాజులు, భోగులు,
ఆత్మతత్త్వవేదు, లమిత బలులు
అన్ని విడిచిపోదు రవసానమున చచ్చి
విశ్వ వినుత రీతి విదురనీతి



-సోమేపల్లి వెంకటసుబ్బయ్య
9000004565

మన తెలుగు చరిత్ర కొండంత తెలిసింది గోరంత

ప్రతి మనిషి మొదటగా జన్మనిచ్చిన అమ్మ గురించి ,మాట నేర్చిన అమ్మనుడి గురించి తెలుసుకోవలసిన బాధ్యత ఎంతో ఉంది.అమ్మ గురించి చెప్పాలంటే, అమ్మ మమతానురాగాలు చవి చూడాలి. అమ్మనుడి గురించి చెప్పాలంటే ,ఆ మాతృభాషా సౌందర్యాన్ని, దాని గొప్పదనాన్ని ,ఆ నుడి లోని సాహిత్య సంపద గురించి తెలుసుకోవాలి.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న 18 కోట్ల తెలుగు వారి భాష తెలుగు. మనదేశంలో హిందీ తర్వాత ఎక్కువగా మాట్లాడే రెండవ భాష మన తెలుగే . ఈ మధ్యన బ్యాంకాగ్ లోజరిగిన అంతర్జాతీయ లిపుల సదస్సులో కొరియా భాష తర్వాత రెండవ అంతర్జాతీయ లిపిగా తెలుగునే సమర్థించారు. అంత చక్కని అజంత భాష .అమర భావాల అమృత భాష .మన తెలుగు నుడి.

ఇక తెలుగు నుడి చరిత్ర గురించి చెప్పుకుంటే ,ఇది క్రీస్తుకు ముందు దాదాపు 3000 సంవత్సరాల క్రితమే తొలి అడుగులు వేసిన ద్రావిడ భాష తెలుగు అని చెప్పవచ్చు .అంటే ఆదిమ ద్రావిడ భాషల చరిత్ర క్రీస్తుపూర్వమే కొన్ని శతాబ్దాల ముందు ఉన్నది. ప్రపంచంలో అన్ని భాషల కన్నా పాత భాషగా పాత సుమేర్ భాషను ఎక్కువమంది అంగీకరించారు .తరువాత పాత ఈజిప్టు ,హిబ్రూ, గ్రీకు ,పాతచైనా, కొరియా భాషలు పాతవిగా గుర్తించారు .మన తెలుగు ద్రావిడ భాషా కుటుంబానికి చెందినది . సంస్కృతం, ఉర్దూ ,ఇంగ్లీషు ,ఫ్రెంచ్ భాషలు ఇండో ఆర్యన్ భాషాకుటుంబానికి చెందినవి .అంటే ఇండో యూరప్ కుటుంబానికి చెందినవి. మరి మన ద్రావిడ భాషలైన తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం, తులు,కొడగు,కుడుక్, గోండి , గదబ, ద్రావిడ భాష కుటుంబానికి చెందినవి. ఇక కొందరున్నట్లుగా జనని సంస్కృతంబు సకల భాషలకు అన్న మాటతప్పని ఎందరో సాహితీ వేత్తల వాదన. నిజమే .మన తెలుగు, ఇతర ద్రావిడ భాషలకు, సంస్కృతానికి సంబంధమే లేదంటారు .ఇక ఇతర భాషలు చూస్తే హిందీ సంస్కృతం, ప్రాకృతం, ఉర్దూ, బెంగాలీ, పంజాబీ, అస్సామీ, గుజరాతి ,ఒరియా, మరాఠీ, కాశ్మీరీ, కొంకిని, నేపాలి , ఈ భాషలన్నీ ఇండో ఆర్యన్ భాష కుటుంబానికి చెందినవి. ద్రావిడ భాషల్లో మొదటగా విడివడిన భాష తెలుగు. తెలుగు తర్వాత తమిళం కన్నడం మలయాళం విడిపోయాయి. ప్రపంచంలో దాదాపు 6000 భాషలు ఉన్నాయి. వాటిలో సొంత లిపి కలిగి ఉన్న భాషలు దాదాపు 400 లోపు. అసలు హిందీ సంస్కృతం ,మరాఠీలకు సొంత లిపులు లేవు. అవి దేవ నగరి లిపిని వాడుకుంటున్నాయి. భారతీయ భాషా కుటుంబాల్లో ముఖ్యమైనవి రెండు భాషా కుటుంబాలు. ఒకటి ఇండో ఆర్యన్ భాష కుటుంబం రెండవది ద్రావిడ భాషా కుటుంబం .ఇండో ఆర్యన్ భాషలకు చెందినవి ఉత్తర భారతీయ భాషలు .వాటిని ఉత్తర భారతీయ ఆర్య భాషలని కూడా అంటారు .ద్రవిడ కుటుంబానికి చెందిన భాషలు దక్షిణ భారతీయ భాషలు వీటిని ద్రావిడ భాషలు అంటారు.

అలాగే ప్రపంచంలో ఉన్న భాషలలో ఎక్కువ ధాతువులు (తీనీనీబిబ నీట లవతీఎబ,) ఉన్న భాష మన తెలుగే. క్రియాధాతువులు తమిళానికి 450, హిందీకి 350, సంస్కృతానికి 1400 ,మరి మన తెలుగుకి ఎన్నో తెలుసా! 1800 ధాతువులు ఉన్నాయి. అంత గొప్ప భాష మనది . ధాతుక్రియలు అంటే కోయు, మూయు, వ్రాయు, వచ్చు, పోవు,కూరు, వండు,నేయు,తెచ్చు, ఇచ్చు....ఇలా.. ఉదాహరణకు చేయు అనే మూలక్రియనే తీసుకుంటే ఆ మూల ధాతువు నుండి ఎన్ని పదాలు పుట్టించవచ్చునో తెలుసా! అవి ,చేత ,చేనేత ,చేయగల ,చేసి ,చేసిన, చేయుచున్న ,చేసినట్లు, చేయలేని, చేసుకున్న, చేసుకుపోతున్న,చేస్తూ, చేస్తూ ఉన్న, చేయలేక, చేతకాక, చేతనైన,....ఇలా వేల పదాలు పుట్టించుకోవచ్చు, ఈ సౌలభ్యం ఇంతగా ఇతర నుడులలో లేదు.

అలాగే మన తెలుగు అజంత భాష. అంటే ప్రతి పదము చివర అచ్చు ఉచ్చారణతో మాట అంతమవుతుంది అందుకే అజంత అన్నారు. ఉదాహరణకు ...తమిళంలో నింగల్, ఊంజల్, పెరుమాళ్ చివరి అక్షరాలు హల్లు వుచ్చారణ ఉంటాయి. అలాగే ఇంగ్లీషు తీసుకుంటే మదర్ ,వాటర్, పెన్ , టెన్,చివర అక్షరాలు వుచ్చారణ హల్లుతో ఉంటుంది .అలాగే హిందీ తీసుకుంటే ..జంగల్ ,పాగల్, జమిన్ చివరక్షరాలు హల్లు ఉంటాయి .మరి మన తెలుగు మాటల చివర అచ్చు ఉచ్చారణ ఉంటుంది. మచ్చుకు అందరూ దీనిలో చివరి అక్షరం ర్+ ఊ....

అమ్మ...మ్మ... మ్+అ..ఏమే... మే...మ్+ ఏ.. ఇలాగే అన్ని మాటల చివర అచ్చు ఉచ్చారణతో ఉంటుంది. ఇలాంటి ఉచ్చారణ లాటిన్ ఇటాలియన్ భాషకు కూడా ఉంది ,అందుకే లాటిన్ భాష కూడా అజంత భాష కాబట్టి తెలుగును 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్' అన్నారు .అందుకే తెలుగు వినడానికి ,అనడానికి అందమైన ఒంపు సొంపుల భాష .తేట తేనెల భాష .సంగీతానికి అనువైన భాష .అమృత నుదుల పాలధారలో పంచదార కలిసిన భాష.మన అమ్మనుడి తెలుగు నుడి.

మన భాషలో ఏది పలుకుతామో అదే వ్రాస్తాము . కానీ కొన్ని భాషలలో అలా ఉండదు మచ్చుకు ఆంగ్లం తీసుకున్నట్లయితే కామ్(ఇఁజీశ్రీవె) ఇక్కడ ఒ ను పలకము ,అలాగే (బూబీబి) పుట్ అయితే ఎబీబి , బుట్ కావాలి,కానీ బట్ అని పలుకుతారు.కానీ తెలుగులో అలా కాదు ,ఎన్ని వ్రాలు పలుకుతామో,అన్ని అక్షరాలే చాలు. మచ్చుకు అమ్మ అనే మాట ఉంటే అ+మ్మ...రెండు అక్కరాలు. అదే ఇంగ్లీషులో మదర్ అంటే మ+ద+ఱ=3 వ్రాలు.కానీ ఎనీ,బిష్టవ,తీ ఆరు అక్షరాలు కావాలి. పక్కింటి అమ్మాయి అని తెలుగులో వ్రాయాలంటే ఆరు అక్షరాలు చాలు. అదే తమిళంలో పక్కింటి అమ్మాయి అలాంటి అర్థం వచ్చే మాట రాయాలంటే 13 అక్షరాలు కావాలి. అలాగే ఎదురింటోళ్లు తెలుగులో ఐదు అక్షరాలు చాలు .అదే తమిళంలో వ్రాయాలంటే 20 అక్షరాలు అవసరం. అలాగే హిందీలో ఎ ,ఒ అక్షరాలు లేవు ఎ ఏలకు ఒకే అక్షరాన్ని వాడాలి. హిందీలో కొండయ్య వ్రాయాలంటే వ్రాయలేము, కోండయ్య అని రాయాలి. అలాగే ,మాది గొప్ప భాషని చెప్పుకునే తమిళంలో ఖగఘఛజఝడఢథధఫబభ అక్షరాలు లేవు .వారు గాంధీ అని వ్రాయలేరు. వారు కాంతీ అని వ్రాస్తారు. చూశారా మన తెలుగు గొప్పదనం, సౌందర్యం, సౌలభ్యం. కనుక భాషాపరంగా భారతదేశంలో అన్ని భాషల కన్నా మన తెలుగే గొప్ప.

కాబట్టే కన్నడ ప్రభువైన శ్రీకృష్ణదేవరాయల వారు దేశభాషలందు తెలుగు లెస్స అనడం నూటికి నూరుపాళ్ళు నిజం. అలాగే కొన్ని ఎండ్ల క్రితమే బెంగాలీ భాషా వేత్త సునీల్ కుమార్ చటర్జీ గారు మొదట్లో దేశంలో ద్రావిడ భాషలే మాట్లాడే వారిని తర్వాత ఆర్యుల రాకతో సంస్కృతం జనము లోనికి వచ్చిందని చెప్పారు. అలాగే విజయవాడలో డిప్యూటీ కలెక్టర్ గా పనిచేసిన రహంతుల్లా గారు పరిశోధన చేసి తెలుగు దేవ భాషని తెలియజేశారు .ఇంకా చెప్పుకోవాలంటే తమిళ సాహితీవేత్త అప్పయ్య దీక్షల వారు తెలుగు గురించి ఇలా అన్నారు 'ఆంధ్రత్వమాంధ్ర భాషాచనాల్పస్య తపనఃఫలమ్' అంటే ఆంధ్రుడు ఆంధ్ర భాషను పొందడం ఎన్నో తపస్సుల ఫలం అని అన్నారు అలాగే తమిళ కవి శ్రీ సుబ్రహ్మణ్య భారతి వారు తెలుగు గురించి చెబుతూ 'కాశ్మీర్ ధారు సరస్సులో పడవలో పయనిస్తూ మలయాళం అమ్మాయి తెలుగు పాట పాడుతూ ఉంటే వినాలని ఉంది' అని వారి కోరిక చెప్పారు. చూశా రా మన తెలుగు గొప్పతనం ఇతర భాషల వారు ఎంతో గొప్ప తెలుగని చెబుతుంటే, మనం మాత్రం తెలుగు వారమై ఉండి ,సిగ్గు లేకుండా, డాలర్ల వ్యామోహంలో పడి పంతెగవారి సంస్కృతి కూడా నాశనం అవుతుంది .అందుకే ఇంగ్లీష్ ఉద్యోగి 'మేకలే'చెప్పినట్లు ఒక జాతి సంస్కృతిని నాశనం చేయాలంటే ,మొదటగా వారి మాతృభాషను నాశనం చేస్తే చాలు ,అని ఆయన అన్న మాటలు ముమ్మాటికీ నిజమే. అవునంటారా! కాదంటారా.!?

ఇక తెలుగు భాష వివరాలకు వస్తే మొదట్లో మూల ద్రావిడ భాషలో తెలుగు అక్షరాలు 26 అచ్చులు 10 హల్లులు 16 తర్వాత సంస్కృత భాష నుండి తెలుగులోనికి అరువు తెచ్చుకున్న అక్షరాలు 19.

ఇక మనం ప్రస్తుతం వ్రాస్తున్న ,మాట్లాడుతున్న మాటలలో ఎక్కువ మాటలు, సంస్కృతానివి ,తర్వాత ఇంగ్లీష్ తర్వాత హిందీ ఉర్దూ మాటలు ఉన్నాయి. మచ్చుకు ఈ మాటలు చూడండి ఎక్కువగా మనం వాడే తెలుగు మాటలలో దాదాపు ఎక్కువ శాతం సంస్కృత పదాలు ఉన్నాయి. అయితే చాలామంది, ఈ మాటలు తెలుగు మాటలు అనుకుంటారు, కానీ ,ఇంగ్లీష్ మీడియంకు వత్తాసు పలుకుతున్నారు .ఇది ఇలాగే కొనసాగితే మన ప్రభుత్వాలు ,పత్రికలు, టీవీ వారు సాహితీవేత్తలు తెలుగు గురించి పట్టించుకోకపోతే ,ఐక్యరాజ్యసమితి వారి నివేదిక చెప్పినట్లు ,రాబోయే 30 సంవత్సరాలలో మరుగయ్యే భాషలలో తెలుగు ఒకటి అన్నమాట నిజం అవుతుందేమో.నిజమే ఎందుకంటే నేడు తెలుగు వారి పిల్లల్లో 90 శాతము ఇంగ్లీషులో చదువుతున్నారు. వారికి తెలుగు రాయడం, చదవడం రాదు,ఇక తెలుగు అక్షరాలతో పనేముంది ,తర్వాత తరాల వారు తెలుగు అక్షరాలను మ్యూజియంలో చూడవలసిన వస్తుందేమోనని సాహితీవేత్తల ఆవేదన.

ఎందుకంటే ప్రపంచంలో ఇప్పటికే ఇంగ్లీషు ప్రభావం వలన, క్రిస్టియన్ మత వ్యాప్తి జరిగి దాదాపు 300 భాషలు కనుమరుగైపోయాయని, వందల జాతుల సంస్కృతులు నాశనమ య్యాయని నివేదికలు అందాయి. పరభాష నేరవడం తప్పేమీ కాదు. ముందు మన మాతృభాష తెలుగునుడిని కాపాడుకుంటూ, తెలుగు నుడిలో విద్యాభ్యాసం చేస్తే పిల్లలకు పాఠాలు సులభంగా అర్థమవుతాయి.ఈ మాటను, మహాత్మా గాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్, స్వామి వివేకానంద, సర్దార్ వల్లభాయ్ పటేల్ ,నేతాజీ వీరంతా కూడా మాతృభాషలో విద్యా బోధన ఉంటే విద్యార్థికి పాఠం సులభంగా అర్థమవుతుంది. వికాసం ఉంటుంది అని చెప్పారు .అయితే పరాయి భాష నేర్చుకోవడం వలన, మనకు తెలియకుండానే ,ఆ భాషకు చెందిన ఆ భాష వారి సంస్కృతులు, సాంప్రదాయాలు, కట్టుబొట్లు, తినీడీ అలవాట్లు మనకు తెలీకుండానే అంటుకుంటాయి. మీరు ఒకసారి ఆలోచించండి ఇంగ్లీషు భాష భారతదేశానికి రాకముందు , మన ప్రజల కట్టుబొట్లు, వస్త్ర ధారణ ఎలా ఉండేది. తర్వాత ఇంగ్లీష్ వారు ప్రవేశించి,వారి భాషను ,వారి మతాన్ని మనపై రుద్దడం వలన, మనకు తెలియకుండానే,వాళ్ళ సంస్కృతి ,వాళ్ల కట్టుబొట్లు ,వాళ్ళుతినే తిండి మన జీవనం లో వచ్చి చేరాయి.అన్ని నేడు మనం చూస్తూనే ఉన్నాము .అంటే ఒక భాష నశిస్తే ,ఆ భాష నిజానికి ఇవి సంస్కృత పదాలు అని మనలో చాలామందికి తెలియదు .అవి భాష, వర్షం ,నష్టం, కష్టం, లాభం, ఇష్టం ,ప్రేమ ,బాధ, రక్తం భోజనం, అన్నం ,ఇంధనం ,నమస్కారం, సభ, సమాఖ్య ప్రభుత్వం అధికారి, ఉపన్యాసం, వేదిక ,అధ్యాపకుడు, ఉపాధ్యాయుడు ,జన్మ మరణం, విశ్వవిద్యాలయం, కార్యాలయం, కర్షకుడు, విద్య, వైద్యం, దారుణం, హత్య ఉదయం రాత్రి మధ్యాహ్నం భార్య భర్త ,మాత, పిత, భక్తి, భామ, నూతన, సంవత్సరం, ఆహ్వానం, ద్వాదశ దశ దిశ నవ అర్చన దేవాలయం, కృతజ్ఞత ,వందనాలు, కవి ,రచయిత ,కావ్యం ,సాహిత్యం..... ఇలా ఎన్నో నిత్యజీవితంలో వాడే అన్ని తెలుగు మాటలు నిజమైన తెలుగు మాటలు కావు .ఇవన్నీ సంస్కృత సంస్కృత పదాలు.అలాగే మన నిత్య జీవితంలో వాడే హిందీ ఉర్దూ పదాలు చూడండి,.. రోజు, ఖర్చు, జబ్బు ,కిమ్మత్తు ,కాగితం, సుల్తాను ,పద్దు ,సర్కారు ,స్వారీ, తగాదా,శిస్తూ ,జప్తు ,వగైరా ,గుమస్తా, జమీను ,ఆఖరు ,హంగామా, చాకిరి, నౌకరు, తాసిల్దార్, సలాం, జిల్లా, జమీందారు, ఖరీదు, దస్తూరి, ఫిర్యాదు ,కైదు ,కబురు ,దివాను, రుమాలు, సాలిన ,చౌరస్తా ,ఇలా ఎన్నో.... ఇక మనం రోజు వాడే ఇంగ్లీషు మాటల గురించి మీకు చెప్పనవసరం లేదు అన్నీ మీకు తెలిసినవే.మన అచ్చ తెలుగు మాటలు, మన మేలిమి తెలుగు మాటలు, జాను తెలుగు మాటలు చాలా వరకు మరుగవుతున్నాయి. వాటిని కూడా మనం నేర్చుకోవలసిన అవసరం .తెలుసుకోవాల్సి అవసరం ఎంతైనా ఉంది .అయితే మన నిత్య జీవిత వాడక లో పరభాష పదాలు వాడరాదని కాదు మన వాడన .అవకాశం ఉన్నంత వరకు మన తెలుగులోనే పరనుడి మాటలకు, కొత్త పదాలు పుట్టించుకోవాలి. అలా వీలుకానప్పుడు ఆ పదాలే వాడుకోవచ్చు, కొత్త మాటలు పుట్టించుకుంటే ,భాష బలపడుతుంది ,ఆపై నిలబడుతుంది ,ఆ పని తమిలలు,కొరియన్లు చైనా వారు, జపాన్ వారు చేస్తున్నారు .ఇంగ్లీషులో ఒక కొత్త మాట రాగానే దానికి సరైన పదాన్ని వారి మాతృభాషలోనే సృష్టిస్తున్నారు .అది వారికి భాష పై ఉన్న అభిమానాన్ని తెలియజేస్తుంది .అలాగే మనం కూడా ఏదైనా కొత్త ఇంగ్లీషు మాట వస్తే, అనుగుణంగా అచ్చ తెలుగు మాటను పుట్టించాలి అలా కాకుండా అందరూ

సంస్కృత మాటనే పుట్టిస్తున్నారు. మచ్చుకు చూడండి టతీవటణవతీ (డ్రైడ జ్జర్) అనే ఇంగ్లీష్ పదానికి మన వేల్పు నుడి అనుగరులు తెలుగు మాట పుట్టించకుండా సంస్కృత పదం ఉద్గృహణ జల యంత్రం అని అనువదించారు.ఎంత మోసం,చక్కగా 'తవ్వోడ' ఉందిగా. అలాగే క్యాలిక్యులేటర్ కు గణక యంత్రం అని సంస్కృత పేరు పెట్టారు. చక్కగా ఎంచు+ఇక"-- ఎంచిక. పెట్ట వచ్చుగా, అలాగే జ్ఞానము అనేదానికన్నా ,ఎరుక ,తెలివిడి ఎంత సులభంగా ఉన్నది, వ్రాయడానికి, పలకడానికి బాగా ఉన్నది. అలాగే కామర్స్ లో బవశ్రీట ఎజీజీశ్రీజీనిఇతినిణ శ్రీవటణవతీ ను స్వయం నమానికృత ఆవర్జాలు...అని సంస్కృతీ కరణ చేశారు.అదే అసలు తెలుగు లో 'తా వెల్లడి నిల్వ లెకట్టు'. అలాగే సిగ్నల్ అనే ఇంగ్లీషు మాటకు సంస్కృతంలో 'శకట ఆగమన నిగమన సూచిక' అని సంస్కృత పదాన్ని కనిపెట్టారు. అదే తెలుగులో బండి రాకపోకల చూపిక ఎంత బాగుంది.అలాగే మెడికల్ పుస్తకాలను తెలుగులో అనువదిస్తూ అక సేరులు, సకచేరులు అని అనువదించారు. ఇవి ఏ పిల్లలకైనా అర్థమవుతాయా, అందుకే అందరూ ఇంగ్లీష్ మీడియం చదవడానికి ఒక కారణమైంది. అలాగే కిరణ జన్య సంయోగ క్రియ అందరికీ తెలిసిందే ఇది సామాన్య మానవులకు అర్థం అవుతుందా దీనినే అచ్చ తెలుగులో 'వేడి నిచ్చు కూరిక పని' లేదా వేడి నిచ్చు కలగూడు చేయిక'ఇది అందరికీ అర్థం అవుతుంది. అయితే ఈ అచ్చ తెలుగు మాటలు కొన్ని సందర్భాల్లో, ఎబెట్టుగాను ,కొత్తగాను ,వింతగాను ఉంటాయి. ఎందుకంటే మనం చిన్నతనం నుండి బడిలో ,గుడిలో, పుస్తకాలలో ,అన్ని సంస్కృత పదాలు కలిసిన మిశ్రమ తెలుగును చదవడం వలన ,వినడం వలన ,ఆ పదాలు అందంగా ,వినసొంపుగా అనిపిస్తాయి .ఎందుకంటే చిన్ననాటి నుండి ఆ సంస్కృత పదాలకు మనం అలవాటైపోయాము. అలాకాకుండా చిన్నతనం నుండి అచ్చ తెలుగు మాటలే బడిలో, పుస్తకాలలో, చదివి ,నేర్చి ,మాట్లాడి ఉన్నట్లయితే ,ఇప్పుడా మాటలు చాలా అందంగానూ, వినసొంపుగాను ఉండేవి.కాబట్టి ఇకనైనా మనము ఇతర భాషలలోని మాటలకు తెలుగులో అందరికీ తెల్లమయ్యే మన జన వాడుక అచ్చతెలుగు మాటలను పొందిక చేయవచ్చు కదా !?అలా చేయరు ,ఎందుకంటే వారికి తెలుగంటే దేశ్య మని ,గ్రామ్యమని ,హీనభాషని, లేకీ భాషగా భావిస్తారు,అనువాదలన్నీ సంస్కృత మిళిత ఆంధ్ర భాషనే వాడినారు.అందుకే మేధావులంతా ,గత మహానుభావులంతా తెలుగును చిన్నచూపు చూసి ,వేల్పునుడికి పెద్ద పీట వేశారు . ఇలా నేను అనడం చాలామంది సంస్కృత వాదులకు నాపై చాలా కోపం వస్తుంది, అయినా నిజాన్ని నిక్కచ్చిగా చెప్పక తప్పదు. సంస్కృతం మనపై రుద్దడం వలన మన తెలుగుకు ఈ సంకర గతి పట్టింది .ఇది అందరూ మనస్ఫూర్తిగా అంగీకరించవలసిన నగ్న సత్యం.ఇది మన తెలుగుకున్న పెద్ద ఇబ్బంది.ఇది ఎంతవరకు సబబు . దేవుడి గుడిలో కూడా ప్రార్థనలు తమిళంలోనూ, సంస్కృతంలోనూ ఉంటాయి ,ఎందుకని దేవుళ్లకు ఆ భాషలు అర్థం అయినప్పుడు తెలుగు అర్థం కాదా !? అక్కడ తెలుగులో ప్రార్థనలు చేయవచ్చు కదా ! అలాగే పెళ్లిళ్ల తంతులో కూడా ,ఆ పెళ్లిళ్ల మంత్రాలు ఏమిటో ,ఎవరికి అర్థం కావు. దాంట్లో ఎన్ని తప్పులు ఉన్నాయో ఒప్పులు ఉన్నాయో, వాటి అర్థాలు మనకు తెలియకుండానే ,మన చేత వల్లివేస్తుంటారు. నాతిచరామి అని అంటే ఎంతమందికి అర్థం అవుతుంది, అలాగే ఎవరినైనా తిట్టాలంటే ×గార్దబపుత్ర×× అని అంటే అది తిట్టో, పొగడికో తెల్లము గాదు,అదే ×గాడిద కొడకా× అని అంటే బాగా అర్థమవుతుంది గదా.అలాగే వైష్ణవ గుడులలో తమిళ ప్రాశురాలు చదువుతుంటారు .ఇలా చెప్పుకుంటూ పోతే అనేక శ్లోకాలు, ప్రార్థన గీతాలు , మేలుకొలుపులు, సుప్రభాతాలు అన్ని అర్థం కాని సంస్కృతంలోనే ఉంటాయి. ఏ వాటిని ఎందుకు అచ్చ తెలుగులోకి అనువదించి అందరికీ అర్థమయ్యే రీతిలో చేయడం లేదు.ఒకసారి అందరూ ఆలోచించగలరు.అందుకే అసలు తెలుగు కోసం, అచ్చమైన తెలుగు కోసం ఎందరో మహానుభావులు కృషి చేశారు, వారిలో ముఖ్యంగా గిడుగు రామ్మూర్తి పంతులు వారు ,గురజాడ వారు,విరేశలింగం పంతులుగారు, ఆదిభట్ల నారాయణదాసు గారు, చిలుకూరి నారాయణరావు గారు, నారు నాగనార్యులు,శ్రీ పాద కృష్ణమూర్తి గారు, మారే పల్లి రామచంద్ర కవి,కాళోజీ గారులు..ఇలా ఎందరో మహానుభావులు గురించి చెప్పుకోవచ్చు.

కనుక ఇకపై తెలుగు అభిమానులందరూ తెలుగులోనే మాట్లాడుదాం తెలుగులోనే ఆలోచించుదాం. తెలుగునుడికై పోరాడుదాం.తెలుగు వాడుక బాసను కాపాడుకుందాం.

-రాఘవ మాస్టారు కేదారి
9741407099

ప్రపంచంలో దాదాపు 6000 భాషలు ఉన్నాయి. వాటిలో సొంత లిపి కలిగి ఉన్న భాషలు దాదాపు 400 లోపు.

కనీసం కన్న అమ్మను కూడా అమ్మ అని పిలవడానికి సిగ్గుపడుతూ, అమ్మను మమ్మీ అంటే శవంగా పిలుచుకుంటూ ఆనందిస్తున్నాము. ఇందుకు నవ్వుకోవాలో, ఏడ్వాలో మనమే ఆలోచించుకోవాలి.

స్వీయ చరిత్రలో ఇతరుల చరిత్ర అవశ్యకత



నంబూరి పరిపూర్ణ గారి గురించి **"ఒక దీపం వేయి వెలుగులు. నంబూరి పరిపూర్ణ జీవితం సాహిత్యం వ్యక్తిత్వం"**లో 110 వ్యాసాలు రచనలు ఉన్నాయి. ఎ 4 క్రౌన్ సైజులో 368 పేజీలు. ఇందులో వందేళ్ల సామాజిక చరిత్ర రికార్డు చేశారు. వీరి ఉంటాయి మాకు ఉషస్సులు కథలు సంపుటికి విశాల సాహితి పురస్కారం అందించాను. దాశరథి రంగాచార్య జీవనయానంలో నాకు పురస్కారం ఇచ్చి వారి జీవితంలో భాగం చేశారు. విశాల సాహితి పురస్కారం అందించి నంబూరి పరిపూర్ణ గారి జీవితంలో ఒక భాగమయ్యాను. ఇలా ఇరువురితో కుటుంబ సంబంధాలు పెనవేసుకొని పోయాయి. సాహిత్యం జీవితాలను కలుపుతుంది. స్నేహాలు పెంచుతుంది అనడానికివి రెండు ఉదాహరణలు. ఈ పుస్తకం ఎంతమందిని కుటుంబ మిత్రులుగా చేసిందో!

నంబూరి పరిపూర్ణ 1931 జులై 1వ తేదీన కృష్ణాజిల్లా బొమ్మలూరు గ్రామంలో నంబూరి లక్ష్మయ్య, లక్ష్మమ్మ దంపతులకు జన్మించారు. శ్రీనివాసరావు, లక్ష్మీనర్సమ్మ, దుర్వాసరావు, వెంగమాంబ, జనార్దనరావు వీరి తోబుట్టువులు. ప్రాథమిక విద్య బండారిగూడెం, విజయవాడలోను, హైస్కూలు విద్య మద్రాసు, రాజమండ్రిలోను సాగింది. ఇంటర్మీడియట్ పి.ఆర్. కాలేజి కాకినాడలో, టీచర్ ట్రైనింగ్ సెయింట్ థెరిసా మహిళా కాలేజి ఏలూరులో చేశారు. ప్రైవేటుగా బి.ఎ. పాసయ్యారు. వీరికి దాసరి శిరీష, దాసరి అమరేంద్ర, దాసరి శైలేంద్ర ముగ్గురు సంతానం. 1955-58లో నూజివీడు, ఏలూరు, గోపన్నపాలెంలో టీచర్‌గా ఉద్యోగం చేసి 1958 నుంచి 1989 దాక సోషల్ అండ్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్‌గా, తర్వాత కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఆఫీసర్‌గా హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేశారు. 1989 జులై 1న పదవీ విరమణ చేశారు. దర్శి చెంచయ్య రాసిన ఆత్మకథ **'నేను నాదేశం'**లో నంబూరి పరిపూర్ణ ఒక భాగమయ్యారు. వీరి గురించి నాలుగు పేజీలు రాశారు.

దర్శి చెంచయ్య గదర్ వీరులలో ఒకరు. జాతీయోద్యమంలో కాంగ్రెస్‌లో గాంధీజీ కేంద్రం కాక ముందు గదర్ పార్టీ ఉద్యమాలు సాగాయి. అది చరిత్ర. ఆ చరిత్రలో ప్రముఖులు దర్శి చెంచయ్య. దర్శి చెంచయ్య విప్లవకారుడు సంఘ సంస్కర్త. గాంధీజీ పిలుపు నందుకొని హరిజన ఉద్యమంలో పని చేశారు. హరిజన బాలికలకు విద్య అందించాలని భాగ్యరెడ్డి వర్మ 1906 హైదరాబాద్ చాదర్ ఘాట్ లో బాలికల పాఠశాల ప్రారంభించారు. ఇప్పటికీ నడుస్తున్నది. ఇది దళితుడు స్థాపించినది.

1848 లో మహాత్మా జ్యోతి రావు పూలే సావిత్రి బాయి పూలే బపూనాలో బాలికల పాఠశాల ప్రాంభించారు. వారి జీవిత చరిత్రలో ఎక్కడో షేక్ ఫాతిమా టీచర్ గా పని చేసినట్టు ఒకటి రెండు వాక్యాలు కనబడ్డాయి. వాటి ఆధారంతో షేక్ ఫాతిమా జీవితం గురించి ఆరా తీసి అనేక సాక్ష్యాలు సేకరించి ఆమె జీవిత తరిత్రను సయ్యద్ నశీర్ అహ్మద్ పుస్తకంగా మలిచారు. తొలి ముస్లిం తొలి ఉపాధ్యాయురాలిగా సావిత్రీబాయి పూలే కృషిలో పాలు పంచుకున్న విషయాలను వెలికి తెచ్చారు. ఆ పాఠశాల శూద్రులు స్థాపించినది.

మద్రాసులో ఒక సేవా సదనం స్థాపించారు. ముత్తా వెంకట సుబ్బారావు దంపతులు గాంధీజీ ప్రేరణతో స్థాపించారు. అది బ్రాహ్మణులు స్థాపించినది. ఏడేళ్లుగా నడుస్తున్నది. అందులో నంబూరి పరిపూర్ణను చేర్పించారు దర్శి చెంచయ్య. నంబూరి పరిపూర్ణ అన్న శ్రీనివాసరావు జాతీయోద్యమంలో జైలుకెళ్లారు. ఆ సందర్భంగా పరిపూర్ణ చదువుకోవడానికి చేర్పించాడు దర్శి చెంచయ్య.

ఆ సేవా సదనంలో కుల వివక్ష అంటరాని తనం భరించలేక రెండు రోజులకే ఉండను అని వచ్చేసింది పరిపూర్ణ. అప్పటి నుంచి దర్శి చెంచయ్యగారింట్లో సొంత కూతురులా పెరిగింది. దర్శి చెంచయ్య సోదరి ఆ బాలికను తొలుత అంటరానిదిగా చూసినా రెండు మూడు రోజుల్లోనే మన పిల్లల్లాగే ఉంది అని అక్కున చేర్చుకుంది. జడలు వేయడం ముద్దు చేయడం చేసింది. ఈ వివరాలను దర్శి చెంచయ్య " నేను నా దేశం" స్వీయ చరిత్లో 262-265 పేజీలలో రికార్డు చేశారు. ఇలా ఒకరి జీవితంలో మరెందరో జీవితాలు రికార్డు అవుతుంటాయి. రికార్డు చేయాలి కూడా. **"ఒక దీపం వేయి వెలుగులు - నంబూరి పరిపూర్ణ సంపూర్ణ జీవితం సాహిత్యం వ్యక్తిత్వం"** వ్యాస సంకలనంలో ఆ నాలుగు పేజీలను చేర్చారు.

ప్రొఫెసర్ బండ సరోజన తన స్వీయ చరిత్రలో తన జీవితం పరిధిలో ప్రముఖులైన వ్యక్తుల గురించి ఒక్కొక్క అధ్యాయం చేర్చారు. "నా అంతరంగ తరంగాలు" బిట్ల నారాయణగారి స్వీయ చరిత్రలో ఎందరో జాతీయోద్యమకారులు, కమ్యూనిస్టు ఉద్యమకారుల ప్రసక్తి పరిచయాలు కలిసి పని చేసిన వివరాలు రికార్డు చేశారు. బల్ల సరస్వతి **"కలనేత"** (ఏడు తరాల తలపోత) అనే ఆత్మకథలో ఏడుతరాల సామాజిక పరిణామాలను, వ్యక్తులను రికార్డు చేశారు. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి ఆత్మకథ **"అనుభవాలూ - జ్ఞాపకాలూను"**లో ఎందరో వ్యక్తులు ఆనాటి సంఘటనలు తారసపడతాయి. సంజీవదేవ్ **"తుమ్మపూడి"** స్వీయ చరిత్రలోను అనేక చారిత్రక అంశాలు, చారిత్రక వ్యక్తులు నమోదు చేశారు.

తుమ్మూరి రామ్మోహన్ రావు తన జీవన ప్రస్థానంలో ఇలా కొందరిని రికార్డు చేశారు. ఎలుగందులలో ఉద్యోగం చేసినపుడు వారు మేము ఒకే ఇంట్లో కిరాయకు ఉన్నాము. ఇటీవల వారాల ఆనంద్ యాదోంకి బారాత్ అనే పేరుతో జ్ఞాపకాల రూపంలో సమకాలీన చరిత్ర రికార్డు చేస్తున్నారు. పిన్నంశెట్టి కిషన్ సమకాలీన బాల్య జ్ఞాపకాలను "లేంవాడ కతలు" పుస్తకంగా వెలువరించారు. చెన్నూరి సుగర్యన్ తన ఉపాధ్యాయ జీవితాన్ని అనేక ఘట్టాలుగా కథలవలె అందించారు. పరవస్తు లోకేశ్వర్ తన స్వీయ చరిత్రను నవల వలె థర్డ్ పర్సన్ లో రాశారు. కథలుగా రాసిన జీవిత చరిత్ర చారిత్రక పాధాన్యత కోల్పోతుంది.

నంబూరి పరిపూర్ణ గురించిన వ్యాస సంకలనం చూసిన తర్వాత ఒక ఆలోచన వచ్చింది. ఈ ఆలోచన కొత్తది కాదు. బండ సరోజన, అంతకు ముందు అందె వెంకట రాజం, జైశెట్టి రమణయ్య గారల స్వీయ చరిత్రలు చదివినపుడే ఈ ఆలోచన కలిగింది. గుమ్మనగారి బాల శ్రీనివాస మూర్తి "ఆత్మకథలో తెలంగాణ చారిత్రక అంశాలు" పుస్తకం చూసినపుడు కూడ ఇదే భావం కలిగింది. రాయలేని వారు రాయలేదు. రాస్తే, రాయగలిగే ప్రతి ఒకరు ఒక చారిత్రక వ్

అయిదో జాతీయ జల పురస్కారాలను ప్రకటించిన కేంద్ర జలశక్తి శాఖామంత్రి

న్యూఢిల్లీ, అక్టోబర్ 15 : జలశక్తి మంత్రిత్వశాఖలోని నీటి వనరులూ, నదుల నిర్వహణ, గంగానది పునరుజ్జీవన విభాగం (డీఓడబ్ల్యూఆర్, ఆర్డీ అండ్ జీఆర్) 2023 కు సంబంధించిన అయిదో జాతీయ జల పురస్కారాలను ప్రకటించింది. 9 విభాగాల్లో సహా విజేతలు సహా మొత్తం 38 విజేతలను ప్రకటించారు. ఉత్తమ రాష్ట్రం, ఉత్తమ జిల్లా, ఉత్తమ గ్రామ పంచాయితీ, ఉత్తమ పట్టణ స్థానిక సంస్థ, ఉత్తమ పాఠశాల లేక కళాశాల, ఉత్తమ పరిశ్రమ, ఉత్తమ నీటి వినియోగ సంస్థ, ఉత్తమ సంస్థ (పాఠశాల లేక కళాశాలను మినహాయించి), ఉత్తమ పౌర సంస్థ ఈ విభాగాల్లో ఉన్నాయి.

ఉత్తమ రాష్ట్రాల విభాగంలో ఒడిశా మొదటి స్థానం కైవసం చేసుకోగా, ఉత్తర్ ప్రదేశ్ రెండో స్థానంలో, గుజరాత్, పుదుచ్చేరి రాష్ట్రాలు మూడో స్థానంలోనూ నిలిచాయి.

విజేతలకు ప్రశంసా పత్రం, జ్ఞాపికలను అందజేస్తారు, కొన్ని విభాగాల్లో నగదు బహుమతి కూడా లభిస్తుంది.

అక్టోబర్ 22 ఉదయం 11 గంటలకు, న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్ ఫ్లీనరీ హాల్ లో పురస్కార ప్రదానోత్సవం జరుగుతుందని నీటి వనరులూ, నదుల నిర్వహణా, గంగానది పునరుజ్జీవన విభాగం తెలియజేసింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపదీ ముర్ము ముఖ్య అతిథిగా హాజరవుతారు.

జలశక్తి శాఖ సహాయ మంత్రులు శ్రీ భూషణ్ చౌధరి, శ్రీ వి. సోమన్న, నీటి వనరులూ, నదుల నిర్వహణా, గంగానది పునరుజ్జీవన విభాగ కార్యదర్శి దేవశ్రీ ముఖర్జీ, తాగునీరు, పారిశుద్ధ్య శాఖ కార్యదర్శి విన్నీ మహాజన్, తాగునీరు, పారిశుద్ధ్య శాఖ ఓఎస్డీ శ్రీ అశోక్ కె.కె. మీనా, ఇతర ఉన్నతాధికారులు పురస్కార ప్రకటన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

నీటిని జాతి సంపదగా గుర్తించి, వనరు అభివృద్ధి, సంరక్షణ, సమర్థవంత నిర్వహణ కోసం తగిన విధానాలు రూపొందించి అమలు పరిచే బాధ్యతను కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖకు అప్పగించారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నేతృత్వంలో, జాతీయస్థాయిలో నీటి నిర్వహణ, నీటి సంరక్షణ పట్ల అవగాహన పెంపొందించే సమగ్ర కార్యక్రమాలను జలశక్తి శాఖ నిర్వహిస్తోంది. నీటి విలువను తెలియజేస్తూ ప్రజలను చైతన్యపరిచేందుకూ, నీటి సంరక్షణ ఉత్తమ పద్ధతులను వారు అవలంబించేందుకూ, నీటి వనరులూ, నదుల నిర్వహణా, గంగానది పునరుజ్జీవన విభాగం 2018లో తొలి జాతీయ జల పురస్కారాలను ప్రవేశపెట్టింది. 2019, 2020, 2022 సంవత్సరాల్లో వరసగా 2,3,4వ జాతీయ పురస్కారాలను ప్రకటించారు. కోవిడ్ మహమ్మారి విజృంభణ వల్ల 2021 లో అవార్డులను ప్రకటించలేదు.

2023 సంవత్సరానికి సంబంధించి అయిదో జాతీయ జల పురస్కారాల ప్రకటన అక్టోబర్ 13, 2023న, హోంశాఖకు చెందిన రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ వేదికగా జరిగింది. అందిన 686 అభ్యర్థన పత్రాలను జ్యూరీ కమిటీ పరిశీలించింది. తుది జాబితాలో మిగిలిన అభ్యర్థన పత్రాల ప్రత్యక్ష నిర్ధారణను కేంద్ర జల కమిషన్, కేంద్ర భూగర్భ జల బోర్డు చేపట్టాయి. నిర్ధారిత నివేదికను అనుసరించి 9 విభాగాల్లో మొత్తం 38 విజేతలను ఎంపిక చేశారు.

ప్రభుత్వ 'జల సమృద్ధ భారత్' సంకల్పానికి అనుగుణంగా వ్యక్తులూ సంస్థలూ చేపట్టిన కృషిని జాతీయ జల పురస్కారాలు గుర్తిస్తాయి. నీటి విలువ పట్ల ప్రజల్లో అవగాహన పెంచి, ఉత్తమ నీటి సంరక్షణ పద్ధతులను వారు అనుసరించేలా ప్రోత్సహించే లక్ష్యంతో ఈ పురస్కారాలను నెలకొల్పారు. నీటి వనరుల పరిరక్షణ, నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం పెంపూ, ఈ దిశగా పనిచేసే వ్యక్తులూ సంస్థల మధ్య బలమైన భాగస్వామ్యం ఏర్పడేందుకూ పురస్కార ప్రదాన కార్యక్రమం దోహదపడుతుంది.

తమ శిక్షణ అనుభవాలను మంత్రితో పంచుకోనున్న ప్రొబేషన్ అధికారులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 15 : కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి శ్రీ అమిత్ షా, అక్టోబర్ 15, మంగళవారం న్యూఢిల్లీలో ఏర్పాటైన ఒక కార్యక్రమంలో, శిక్షణ పొందుతున్న '76 ఆర్.ఆర్. (సాధారణ ప్రవేశం పొందిన) బ్యాచ్' ఐపీఎస్ అధికారులను కలుసుకుంటారు. ఈ భేటీ లో భాగంగా 2023 బ్యాచ్ కు చెందిన వీరంతా తమ శిక్షణ అనుభవాలను మంత్రితో పంచుకుంటారు.

2047 నాటికల్లా భారత్ ను సంపూర్ణ అభివృద్ధి చెందిన దేశంగా మలచాలన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ధ్యేయాన్ని సాకారం చేయడంలో యువ పోలీసు అధికారుల పాత్ర ఎంతో కీలకమైనది. కార్యక్రమంలో భాగంగా, దేశ అంతర్గత భద్రత నవాళ్ళను అధిగమించడంలో ప్రొబేషనరీ అధికారులకు హోం మంత్రి మార్గనిర్దేశం చేస్తారు.

2023 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన 54 మంది మహిళా అధికారులు సహా మొత్తం 188 మంది తొలి దశ ప్రాథమిక శిక్షణను పూర్తి చేసుకున్నారు. ఢిల్లీలోని కేంద్రీయ సాయుధ పోలీసు దళం-సీఏపీఎఫ్, కేంద్రీయ పోలీసు సంస్థలు-సీపీఓ వంటి సంస్థల్లో రెండు వారాల శిక్షణ అనంతరం వీరంతా వారివారి ప్రత్యేక విభాగాల్లో 29 వారాల అభ్యాసాలతో కూడిన జిల్లా స్థాయి శిక్షణలో పాల్గొంటారు.

మన యువతను రక్షించుకోవడం ద్వారా మాదకద్రవ్య రహిత భారత్ నిర్మాణానికి నరేంద్ర మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉంది: కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి శ్రీ అమిత్ షా

న్యూఢిల్లీ, అక్టోబర్ 15 : ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో, మాదకద్రవ్యాల పీడ నుండి మన యువతను రక్షించడం ద్వారా మాదకద్రవ్యాల రహిత భారత్ ను నిర్మించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి శ్రీ అమిత్ షా తెలిపారు.

మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల (డ్రగ్స్ , నార్కో) వ్యాపారాలను ఎలాంటి అలసత్వం లేకుండా కఠినంగా అణచి వేస్తామని అమిత్ షా సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. గుజరాత్ పోలీసులు ఇటీవల స్వాధీనం చేసుకున్న రూ. 5,000 కోట్ల విలువైన కొకైన్ తో సహా వరస దాడుల్లో రూ. 13,000 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నందుకు ఢిల్లీ పోలీసులను శ్రీ అమిత్ షా అభినందించారు.

2024 అక్టోబర్ 13న గుజరాత్ లోని అంక్లేశ్వర్ కు చెందిన ఓ కంపెనీలో చేసిన సోదాల్లో ఢిల్లీ ప్రత్యేక పోలీసులు, గుజరాత్ పోలీసులు 518 కిలోల కొకైన్ ను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన కొకైన్ విలువ అంతర్జాతీయ మార్కెట్లో సుమారు రూ.5,000 కోట్లు.

అంతకుముందు, 2024 అక్టోబర్ 1న మహిపాల్పూర్ లోని ఓ గోదాముపై ఢిల్లీ ప్రత్యేక పోలీసులు దాడి చేసి 562 కిలోల కొకైన్, 40 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అలాగే, దర్యాప్తులో భాగంగా 2024 అక్టోబర్ 10న ఢిల్లీ రమేష్ నగర్ లోని ఒక దుకాణంలో మరో 208 కిలోల కొకైన్ ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాలు గుజరాత్ లోని అంకలేశ్వర్ లో ఉన్న ఒక కంపెనీకి చెందినవని విఱ కేసులో అంతర్జాతీయ మార్కెట్ లో రూ. 13,000 కోట్ల విలువైన 1,289 కిలోల కొకైన్, 40 కిలోల హైడ్రోపోనిక్ థాయ్ లాండ్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

అద్దె చెల్లించలేదని గురుకులాల గేట్లకు తాళం..

వరంగల్, అక్టోబర్ 15 : ఆయా గురుకులాల భవనాలకు రాష్ట్ర ప్రభుత్వం అద్దె చెల్లించడం లేదని యజమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. 8 నెలలుగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు బకాయిలు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ గురుకులాల భవన యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పలు గురుకుల పాఠశాలల గేట్లకు తాళాలు వేసి యజమానులు నిరసన తెలిపారు.

పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాల, మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల, మండలంలోని నాంచారి మడూరులోని జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల డిగ్రీ కళాశాల, ఎస్టీ, ఎస్సీ, బీసీ హాస్టళ్లకు యజమానులు మూసివేసి నిరసన తెలిపారు. దీంతో విధులకు హాజరయ్యేందుకు వచ్చిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు అక్కడే నిరీక్షించారు.

ఈ సందర్భంగా గురుకుల పాఠశాలల అద్దె భవనాల యాజమాన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ 8 మాసాలుగా ప్రభుత్వం అద్దె చెల్లించకపోతే తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, గురుకులాల్లో చదివే విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదని ఎనిమిది మాసాలు వేచి చూసామని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం ఏ మాత్రం చెల్లించకుండా అద్దె బకాయిల చెల్లింపులో తీవ్ర జాప్యం చేస్తుందన్నారు.

పాఠశాల భవనానికి నెలకు రూ.3 లక్షలు (8 నెలలకు రూ.24 లక్షలు), కళాశాల భవనానికి నెలకు రూ.4,50,601 (8 నెలలకు రూ.36,04,808) చొప్పున పెద్ద మొత్తంలో అద్దె చెల్లించాల్సి ఉందన్నారు. ప్రతి నెలా అదే బకాయిలు చెల్లించాలని అనేక మార్లు ఉన్నతాధికారులకు వినతి పత్రాలు సమర్పించినా ప్రభుత్వం తమ వినతులను పట్టించుకోవడం లేదన్నారు.

బకాయిలు చెల్లించకుంటే నిరసన కొనసాగుతుందన్నారు.

కోవిడ్ సమయంలో- ఆరోగ్యపరంగా, నవకల్పనల్లో భారత్ ప్రపంచనేతగా మారింది.

ఔషధ రంగంలో తన ప్రాముఖ్యతను నిరూపించుకున్న భారత్: శ్రీ జె.పి. నడ్డా

న్యూఢిల్లీ, అక్టోబర్ 15 : ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కేంద్ర మంత్రి శ్రీ జగత్ ప్రకాశ్ నడ్డా వంతొమ్మిదో ఔషధ నియంత్రణ ప్రాధికార సంస్థల అంతర్జాతీయ సమావేశాన్ని (ఐసీడీఆర్ఎ)ఢిల్లీలో ఈ రోజున ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సహకారంతో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (సీడీఎస్సీఓ) ఈ నెల 14 నుంచి 18 వరకు భారతదేశంలో మొదటిసారిగా నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమం డబ్ల్యూహెచ్ఓలో 194 కు పైగా సభ్య దేశాల నియంత్రణ ప్రాధికార సంస్థలను, విధాన రూపకర్తలను, ఆరోగ్య అధికారులను ఒక చోటుకు తీసుకు వస్తున్నది.

ఈ సందర్భంగా శ్రీ జె.పి. నడ్డా ప్రసంగిస్తూ.. ప్రపంచంలో ఆరోగ్య సంరక్షణ సంబంధిత ప్రమాణాలను పెంపొందింపచేయడానికి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి ఉమ్మడిగా కృషి చేయవలసి ఉందని స్పష్టం చేశారు. ఇదివరకు మానవ జాతి ఎరుగని కోవిడ్-19 మహమ్మారి కాలంలో ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య రంగంలో తలెత్తిన ప్రతికూలతను ఎదుర్కోవడంలో భారతదేశం ఓ భౌగోళిక నేతగా ఎదగడం ఒక్కటే కాకుండా, ప్రపంచానికి ఔషధాల యంగా తన పాత్రను పునరుద్ఘాటించింది కూడా అన్నారు. "భారత దేశం తన ఆరోగ్య సంరక్షణ రంగ మౌలిక సదుపాయాలను వేగవంతంగా విస్తరించి, దేశంలోను, బయటి దేశాలలోను టీకా అవసరాలను తీర్చడానికి ఉత్పత్తిని పెంచి వేసింది. ఒక వంద కోట్లకు పైగా ప్రజలకు కోవిడ్-19 నిరోధక టీకా కార్యక్రమాన్ని అమలు చేయడంలో సాఫల్యాన్ని సాధించడం, మా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ ఎంత పటిష్టంగా ఉందో నిరూపించింది" అని శ్రీ నడ్డా అన్నారు.

ప్రపంచం అంతటా వివిధ దేశాలకు ఎంతో అవసరమైన మందులను, టీకాలను వైద్య చికిత్సా ఉత్పత్తులను తక్కువ ఖరీదులో అందజేయడంలో భారతదేశం ఒక కీలక పాత్రను పోషించిందని కేంద్ర ఆరోగ్య మంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. "మహమ్మారి విజృంభించిన కాలంలో మేం ప్రపంచమంతా ఒకే కుటుంబం అన్న సూక్తి మార్గదర్శకత్వంలో 150కి పైగా దేశాలకు ప్రాణ రక్షక మందులను, టీకాలను అందజేసి మా సమర్థనను చాటిచెప్పాం. ప్రపంచ ఆరోగ్య రంగం విషయంలో అంతర్జాతీయంగా సంఘీభావాన్ని కనబరచాలన్నదే భారతదేశం అవలంబించిన వైఖరికి కీలకం అయింది. ప్రపంచం ప్రగతి పథంలో సాగితేనే మా దేశ ప్రగతి సాధ్యం, ఈ రెండు అంశాలు విడదీయలేనివి అని మేం నమ్ముతున్నాం. మరి అందుకే మేం ప్రపంచ ఆరోగ్య భద్రతకు, ప్రపంచ స్థిరత్వానికి ఎప్పటికీ నిబద్ధతతో పాటుపడతాం" అని ఆయన అన్నారు.

"ప్రపంచంలో సురక్షిత, ప్రభావాన్విత, గుణకారి వైద్య ఉత్పాదనలకు పూచీపడడానికి గాను జ్ఞానాన్ని పంచుకోవడానికి, భాగస్వామ్యాలను ప్రోత్సహించడానికి, నియంత్రణ సంబంధిత నియమావళిని అభివృద్ధి పరచడానికి అవకాశాలను ఐసీడీఆర్ఏ కల్పిస్తుంద"ని శ్రీ నడ్డా అన్నారు.

సీడీఎస్సీఓ కార్యసాధనలను గురించి శ్రీ నడ్డా ప్రముఖంగా వివరిస్తూ, "సురక్షిత, ప్రభావశీల ఔషధాలకు, వైద్య పరికరాలకు దేశంలో ఆమోదాన్ని తెలపడానికి, అలాగే వాటిని ప్రపంచంలో 200కు పైగా దేశాలకు ఎగుమతి చేయడానికి బలమైన వ్యవస్థలను సీడీఎస్సీఓ రూపొందించింద"న్నారు. అందుబాటు ధరలలో నాణ్యత కలిగిన మందులు లభించేటట్లుగా చూడాలన్నదే దీనిలోని ముఖ్యమైన అంశమని ఆయన అన్నారు.

"దేశంలో ప్రస్తుతం 8 ఔషధ పరీక్షల ప్రయోగశాలలు పని చేస్తున్నాయి. మరో రెండు ప్రయోగశాలలను త్వరలో ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయి. మందులను త్వరగా పరీక్షించి, మార్కెట్ లోకి విడుదల చేయడానికి వివిధ నౌకాశ్రయాలలో 8 ప్రయోగశాలలు పనిచేస్తున్నాయి; ముడి పదార్థాలను దిగుమతి చేసుకొంటున్నాం; దీనికి అదనంగా, రాష్ట్ర స్థాయి ఔషధ నియంత్రణ సంస్థలకు చెందిన పరీక్షలు ప్రధాన వ్యాపకమైన ప్రయోగశాలలు మరో 38 కూడా వాటి కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. అన్నీ కలుపుకొంటే, నియంత్రణ సంబంధిత నిఘా యంత్రాంగం ద్వారా ప్రతి ఒక్క సంవత్సరంలో ఒక లక్షకు పైచిలుకు నమూనాలను పరీక్షిస్తున్నారు" అని కూడా మంత్రి తెలిపారు.

"ప్రస్తుతానికి 95 శాతానికి పైగా నియంత్రణ సంబంధిత ప్రక్రియలను సీడీఎస్సీఓలో డిజిటలీకరించారు. దీనితో, పారదర్శకత్వానికి ప్రాధాన్యం లభించడంతో పాటే సంబంధిత వర్గాలలో నమ్మకం అధికం అయింది" అని మంత్రి అన్నారు. "ఆరోగ్య సంరక్షణ సేవల అందజేతలో వైద్య పరికరాలకు ఉన్న ప్రాముఖ్యాన్ని లెక్కలోకి తీసుకొని, భారత్ లో వైద్య సాధనాల పరిశ్రమను కూడా నియంత్రణ పరిధిలోకి తీసుకు వస్తున్నాం. ఉత్తమ తయారీ మార్గదర్శకాలను మరింత సమగ్రంగా తీర్చిదిద్దడానికి వాటిని డబ్ల్యూహెచ్ఓ - ఉత్తమ తయారీ మార్గదర్శకత్వాలకు తగినట్లుగా ఔషధ సంబంధిత నియమావళిని సవరించాం" అని కూడా ఆయన అన్నారు. మందుల సరఫరా వ్యవస్థ పక్కాగా ఉండేటట్లు చూడటానికి, అగ్రగామి 300 ఔషధ ఉత్పాదనల బ్రాండులకు బార్ కోడ్ లేదా క్విక్ రెస్పాన్స్ కోడ్ ను తప్పక తీసుకోవాలని కూడా సూచించారు. అదే విధంగా, భారతదేశంలో తయారు అయిన, లేదా బయటి దేశాల నుంచి దిగుమతి చేసుకొన్న అన్ని ఏపీఐ ప్యాక్ లకు క్యూఆర్ కోడ్ తప్పనిసరి అనే నిబంధనను అమలుపరుస్తున్నారు.

ప్రపంచంలో ఆరోగ్య సంరక్షణ ప్రమాణాలను పురోగమన పథంలో నిలపడానికి భారతదేశం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని నొక్కి చెప్పు, కేంద్ర మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు. "మేం మూడు 'ఎస్'లను నమ్ముతాం. "స్కిల్, స్పీడ్ స్కేల్" - ఈ మూడు అంశాలపై శ్రద్ధ వహించడం ద్వారా ఎలాంటి రాజీకీ తావు ఇవ్వకుండా ప్రపంచ నాణ్యత ప్రమాణాలను పాటిస్తూనే ఔషధ ఉత్పాదనలకు పెరుగుతున్న గిరాకీని మేం తీర్చ గలిగాం. మానవుల శరీరాల్లో సూక్ష్మజీవి నాశక శక్తి క్షీణత

పశు సంపదను పెంపుతో పాడి పరిశ్రమను కాపాడుకోవాలి

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 15 : (నేటినిజం ప్రతినిధి): నేటి మన దేశమ్

-ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస

ప్రతినిధి వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలో జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమంను పలు శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు..

అనంతరం గ్రామంలో ఉన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ మారుతున్న వ్యవహార శైలికి పశుసంపదను పెంపొందించాలని, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 85 వేలలకు పైగా గేదెలు, ఆవులుఉన్నాయని, సంఖ్య తక్కువ ఉందని పాడి పరిశ్రమను పెంపొందించడంలో ప్రతి ఒక్కరు ముందు ఉండాలన్నారు. గ్రామాల్లో పాల ప్యాకెట్లు కొనుగోలు పరిస్థితిలో ప్రజలంతా ఉన్నారని, వాటి వాడకం నుండి దూరం వచ్చేలా పాడి పరిశ్రమను తీసుకురావాలన్నారు. ప్రభుత్వం కూడా తోడ్పాటున అందిస్తుందని, జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా టీకాల పంపిణీ కార్యక్రమం ప్రారంభం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. రైతులను గతంలో కెసిఆర్ కేటీఆర్ ఆగం చేశారని, గతంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు చేసింది ఏమి లేదని, రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతుకు రుణమాఫీ చేసామని, సాంకేతికపరంగా ఇబ్బందులు ఉండి కొంతమంది రుణమాఫీ ఆగిపోయిందని, త్వరలో వారందరివి కూడా రుణమాఫీ అవుతాయన్నారు. నాలుగు లక్షల మందికి రేషన్ కార్డులు ఇవ్వని ప్రభుత్వం బీఆర్ఎసే అని అన్నారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరిన్ని పథకాలు ప్రవేశపెట్టి, రైతులకు మేలు చేస్తారన్నారని పేర్కొన్నారు.

బోన్ క్యాన్సర్‌తో బాధపడుతున్న చిన్నారికి సాయం

-రూ. లక్ష 42 వేలు మంజూరు చేసిన కలెక్టర్
-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చెక్కు అందజేత

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 15 : (నేటినిజం ప్రతినిధి): సిరిసిల్లలోని గణేష్ నగర్ కు చెందిన కోడం హరికిషన్ కొడుకు కు బోన్ క్యాన్సర్ తో ఇబ్బంది పడుతున్నాడు. తమ కుమారుడిని ఆదుకోవాలని బాలుడి తండ్రి కలెక్టర్కు విన్నవించారు. దీంతో స్పందించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పందించి రూ.ఒక లక్ష 42 వేల చెక్కు మంజూరు చేయగా, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యం గల నగరాలు, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలకు సంబంధించి 3 'అత్యుత్తమ కృత్రిమ మేధ' ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబర్ 15 : సుస్థిరాభివృద్ధి లక్ష్యం గల నగరాలు, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయ రంగాలకు సంబంధించి, 3 'అత్యుత్తమ కృత్రిమ మేధ కేంద్రాల'ను కేంద్రమంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ అక్టోబర్ 15న న్యూఢిల్లీలో ప్రారంభిస్తారు. 'వికసిత్ భారత్' లక్ష్య సాధన దిశగా ప్రారంభమవుతున్న ఈ మూడు 'అత్యుత్తమ కృత్రిమ మేధ' కేంద్రాలకు, ఉన్నత స్థాయి విద్యా సంస్థలు నేతృత్వం వహిస్తాయి. ఇందుకు పరిశ్రమ వర్గాల, అంకుర పరిశ్రమల సహకారం తీసుకుంటాయి. ఈ మూడు రంగాల బహువిషయిక అంశాలతో కూడిన పరిశోధనల నిర్వహణ, అత్యాధునిక సాంకేతిక ద్వారా అత్యంత సమర్థంగా పనిచేసే వ్యవస్థల నిర్మాణాన్నీ చేపడతాయి. మూడు కీలక రంగాల్లో సమర్థమైన కృత్రిమ మేధ వాతావరణ కల్పన, నాణ్యమైన మానవ వనరులకు ప్రోత్సాహం లక్ష్యంగా పథకం రూపుదిద్దుకుంటోంది.

"భారత్ లో తయారైన ఏఐ, భారత్ కోసం పనిచేసే ఏఐ" లక్ష్యంగా, ఈ కేంద్రాల ఏర్పాటు 2023-24 వార్షిక బడ్జెట్, 60వ పేరాలో ప్రకటించారు. తదనుగుణంగా, మూడు కేంద్రాల ఏర్పాటుకు 2023-24 నుంచి, 2027-28 మధ్య కాలానికి 990 కోట్ల రూపాయలను కేటాయించారు.పథకం అమలు నిమిత్తం జోహో కార్పొరేషన్ వ్యవస్థాపకుడు, సీఈఓ డాక్టర్ శ్రీధర్ వెంబు సహా అధ్యక్షుడిగా, ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి కమిటీ ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

కార్యక్రమానికి ఉన్నత విద్యా విభాగ కార్యదర్శి శ్రీ కె. సంజయ్ మూర్తి, ఐఐటీ విద్యా సంస్థల డైరెక్టర్లు, ఉన్నత విద్యా సంస్థల, పరిశ్రమల అధిపతులూ, అంకుర పరిశ్రమల వ్యవస్థాపకులు, వివిధ మంత్రిత్వ శాఖల సీనియర్ అధికారులు హాజరవుతారు.

రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత

-అత్యాచారాలు, దాడులకు పాల్పడే వారిపై తక్షణమే కఠిన చర్యలు
-శ్రీ సత్యసాయి జిల్లాలో అత్తా కోడళ్లపై సామూహిక అత్యాచారం చేసిన నిందితులను 48 గంటలలో పట్టుకుని రిమాండ్ కు పంపాం
-శ్రీ సత్యసాయి ఉ బాపట్ల జిల్లాల్లో మహిళలపై జరిగిన అత్యాచార కేసులు ప్రత్యేక కోర్టు ద్వారా విచారణకు హైకోర్టుకు లేఖ
-రాష్ట్ర హోమ్ , విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత

అమరావతి, అక్టోబరు 15 (క్ర ప్రెస్ న్యూస్):: రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తున్నదని, అత్యాచారాలకు, దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఏ మాత్రం వెనుకాడే ప్రసక్తే లేదని రాష్ట్ర హోమ్ మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నాల్గో బ్లాక్ పబ్లిసిటీ సెల్లో డి.జి.పి. ద్వారకా తిరుమల రావు, లా అండ్ ఆర్డర్ ఐ.జి. శ్రీకాం [redacted] తెలిపారు. అదే విధంగా బాపట్ల జిల్లాలో ఒక మహిళపై అత్యాచారం జరిపి హత్య చేసిన కేసుకు సంబందించిన నిందితులను కూడా 42 గంటల్లో పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ రెండు కేసుల విషయంలో నిందితులకు తక్షణమే కఠిన శిక్షలు పడేలా చూడాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేక కోర్టుకు అప్పగించి విచారణ జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు తగ్గట్టుగా రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానానికి ఒక లేఖను కూడా వ్రాయడం జరుగుచున్నదని ఆమె తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలో శాంతి భద్రతలను మరింత పటిష్టంగా అమలు పర్చాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ముఖ్యమైన కూడళ్లు, ప్రాంతాలు, దేవాలయాలు, చర్చిలు, మసీదులు, ప్రభుత్వ, ప్రైవేటు వసతి గృహాలు, కళాశాలలు, పాఠశాలల వద్ద సి.సి. కెమేరాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ప్రైవేటు సంస్థలు, ప్రాంగణాల్లో ఉండే సి.సి. కెమెరాలను పోలీస్ శాఖతో అనుసంధానం చేస్తే వెంటనే నిందితులను పట్టుకునే అవకాశం ఉంటుందని, అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సి.సి. కెమేరాలు లేని చోట్ల డ్రోన్ల సహకారంతో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరుగుచున్నదని, డ్రోన్లు కూడా లేని చోట మొబైల్ పోన్ నే ఆయుధంగా ఉపయోగిస్తూ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు రాష్ట్ర ప్రజలు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

జాతీయ విద్యుత్ (ప్రసార) ప్రణాళికను ప్రారంభించిన విద్యుత్-గృహనిర్మాణ- పట్టణ వ్యవహారాల శాఖల మంత్రి మనోహర్ లాల్

న్యూఢిల్లీ, అక్టోబర్ 15 : కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ (సిఇఎ) రూపొందించిన జాతీయ విద్యుత్ (ప్రసార) ప్రణాళికను విద్యుత్-గృహనిర్మాణ-పట్టణ వ్యవహారాల శాఖల మంత్రి మనోహర్ లాల్ ప్రారంభించారు. దేశంలో 2030 నాటికి 500 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ స్థాపిత సామర్థ్యం-ప్రసారం సాధించడంతోపాటు 2032 నాటికి దీన్ని 600 గిగావాట్లకు పెంచడం లక్ష్యంగా వివిధ భాగస్వామ్య సంస్థలతో సంప్రదింపుల అనంతరం 'సిఇఎ' ఈ సమగ్ర జాతీయ ప్రణాళికను రూపొందించింది. న్యూఢిల్లీలో 'సిఇఎ' రెండు రోజులపాటు (14-15 తేదీల్లో) నిర్వహిస్తున్న మేధా మథన సదస్సులో భాగంగా పలువురు ప్రముఖుల సమక్షంలో కేంద్ర మంత్రి ఇవాళ ఈ ప్రణాళికను ప్రారంభించారు.

ఈ ప్రణాళిక రూపకల్పనలో పునరుత్పాదక విద్యుదుత్పాదనతోపాటు 47 గిగావాట్ల విద్యుత్ స్టోరేజీ బ్యాటరీ వ్యవస్థల అవసరాన్ని, 31 గిగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్లాంట్ల ఏర్పాటును కూడా 'సిఇఎ' పరిగణనలోకి తీసుకుంది. అంతేకాకుండా ముంద్రా, కాండ్లా, గోపాల్‌పూర్, పరదీప్, టుటికోరిన్, విశాఖపట్నం, మంగళూరు వంటి తీర ప్రాంతాల్లో గ్రీన్ హైడ్రోజన్/గ్రీన్ అమ్మోనియా తయారీ కేంద్రాలకు విద్యుత్ సరఫరా నిమిత్తం ప్రసార వ్యవస్థను కూడా ఇందులో చేర్చింది.

దేశవ్యాప్తంగా 2022-23 నుంచి 2031-32 వరకు (220 కె.వి. అంతకుమించి వోల్టేజ్ స్థాయివద్ద) పదేళ్ల కాలంలో 1,91,000 సర్క్యూట్ కిలోమీటర్ల (సికెఎం) విద్యుత్ ప్రసార లైన్ల నిర్మాణాన్ని ఈ జాతీయ ప్రణాళిక నిర్దేశించుకుంది. అలాగే 1270 'జివిఎ' మార్పిడి సామర్థ్యం జోడించాలని కూడా నిశ్చయించింది. మరోవైపు 33 గిగావాట్ల 'హెచ్‌విడిసి' బై-పోల్ లింక్‌లను కూడా ప్రణాళికలో చేర్చింది. అతంతేగాక అంతర-ప్రాంతీయ ప్రసార సామర్థ్యాన్ని ప్రస్తుత 119 గిగావాట్ల నుంచి 2027కల్లా 143 గిగావాట్లకు, 2032 నాటికి 168 గిగావాట్లకు పెంచాలని కూడా నిర్ణయించింది.

నేపాల్, భూటాన్, మయన్మార్, బంగ్లాదేశ్, శ్రీలంక దేశాలతో సరిహద్దుల నడుమ అనుసంధానంతోపాటు సౌదీ అరేబియా, 'యుఎఇ' తదితర దేశాలతో అంతర-కనెక్షన్లు కూడా ఈ జాతీయ ప్రసార ప్రణాళికలో భాగంగా ఉన్నాయి.

విద్యుత్ ప్రసార రంగంలో కొత్త సాంకేతికతలు సహా నైపుణ్యాభివృద్ధి అంశంపైనా జాతీయ ప్రణాళిక దృష్టి సారించింది. ఈ మేరకు హైబ్రిడ్ సబ్-స్టేషన్లు, మోనోపోల్ స్ట్రక్చర్లు, ఇన్సులేటెడ్ క్రాస్ ఆర్మ్స్, డైనమిక్ లైన్ రేటింగ్, హై-పెర్ఫార్మెన్స్ కండక్టర్లు, గరిష్ఠ ఆపరేటింగ్ వోల్టేజ్‌ను 1200 కె.వి. 'ఎస్' స్థాయికి ఉన్నతీకరించడం వంటివాటికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది.

'సిఇఎ' పరిధిలోఇప్పటికే అనేక విద్యుత్ ప్రసార పథకాల కింద పనులు కొనసాగుతున్నాయి. వీటితోపాటు మరికొన్ని బిడ్డింగ్ ప్రక్రియకు సిద్ధమవుతుండగా, ఇంకొన్ని తదుపరి అంచెలో ఉన్నాయి. ఈ ప్రణాళిక ద్వారా 2032 వరకూ విద్యుత్ ప్రసార రంగంలో పెట్టుబడిదారులకు రూ.9,15,000 కోట్లకుపైగా భారీ పెట్టుబడి పెట్టే అవకాశాలు అందిస్తాయి.

ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోలుకు అమెరికాతో భారత్ ఒప్పందం!

న్యూ డిల్లీ అక్టోబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స);'అమెరికా రక్షణ సంస్థ జనరల్ అటామిక్స్ నుంచి 31 ప్రిడేటర్ డ్రోన్‌లను భారత్ 'ప్రభుత్వం నుంచి ప్రభుత్వం ఫ్రేమ్‌వర్క్' కింద కొనుగోలు చేయనున్నట్లు అధికారులు మంగళవారం తెలిపారు. భారత నావికాదళం 15 సీ గార్డియన్ డ్రోన్‌లను పొందగా, భారత వైమానిక దళం, సైన్యం ఒక్కొక్కటి ఎనిమిది స్కై గార్డియన్ డ్రోన్‌లను అందుకోనున్నాయి.రూ.32000 కోట్ల ఒప్పందం కింద, భారతదేశంలో నిర్వహణ, మరమ్మత్తు, సమగ్ర నదుపాయం కూడా ప్రారంభించబడుతుంది. సీనియర్ అధికారుల సమక్షంలో ఇరు పక్షాలు ఒప్పందంపై సంతకాలు చేశారు. గత వారం 31 ప్రిడేటర్ డ్రోన్‌ల కొనుగోలుకు క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ (సిసిఎస్) ఆమోదం తెలిపింది. ఈ కాంట్రాక్టుల సంతకాల కోసం అమెరికా మిలిటరీ, కార్పొరేట్ అధికారుల బృందం భారత్‌లో ఉంది.

రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ 2024 ఉపాధ్యాయ పోస్టింగ్ కౌన్సెలింగ్ వాయిదా

హైదరాబాద్ అక్టోబర్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్); రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ 2024 ఉపాధ్యాయ పోస్టింగ్ కౌన్సెలింగ్ వాయిదా పడింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు టీచర్ పోస్టింగ్ కౌన్సెలింగ్ వాయిదా వేస్తున్నట్ల రాష్ట్ర విద్యాశాఖ వెల్లడించింది.

త్వరలో కౌన్సెలింగ్ తేదీలు ప్రకటిస్తామని చెప్పింది. కాగా, ఇటీవల దాదాపు 10 వేల మంది ఉపాధ్యాయ అభ్యర్థులు నియామక పత్రాలు అందుకున్న సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఎల్బీ స్టేడియంలో నియామక ప్రతలు అందజేశారు.

ఆర్థిక ఇబ్బందులు ఉన్న ప్రజా సంక్షేమం, అభివృద్ధి కొనసాగింపు

-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

-ఐడిఓసిలో కాటమయ్య రక్షక కవచ కిట్ల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వం విప్

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 15 : (నేటినిజం ప్రతినిధి): గత ప్రభుత్వాలు పాటించిన ఆర్థిక విధానాల వల్ల ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం అభివృద్ధిని కొనసాగిస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నమావేశ మందిరంలో నిర్వహించిన కాటమయ్య రక్షక కవచ కిట్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝలతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు 200 మంది గీత కార్మికులకు సిరిసిల్ల నియోజకవర్గంలో కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేస్తున్నామని అన్నారు. గీత కార్మికులు ఈత చెట్లు,తాడి చెట్లు ఎక్కి ప్రమాదాల వల్ల వైకల్యం పొందడం, ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని, దీనిని నివారించేందుకు సాంకేతికంగా ఒక కిట్ట్ ను తయారు చేసి, దానికి కాటమయ్య రక్షణ కిట్టు పేరుతో పంపిణీ చేస్తున్నామని అన్నారు.

గతంలో సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల, వేములవాడలో పర్యటించాల్సి ఉందని, ఢిల్లీలో వచ్చిన కార్యక్రమం వల్ల అప్పుడు సీఎం రావడం కుదరలేదని, వచ్చే నెలలో సీఎం రేవంత్ మన జిల్లాకు పర్యటించే అవకాశం ఉందని అన్నారు. గ్రామాలు కుల వృత్తులతో అభివృద్ధి సాధించాయని, గతంలో కూడా అనేక పేదలకు ఉపయోగపడే కార్యక్రమాలను తాము అమలు చేశామని అన్నారు. బియ్యం పంపిణీ నుంచి ఉచిత విద్యుత్తు, ఫీజు రియంబర్స్మెంట్, 108 వాహనాలు, ఆర్టిసి బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక పాలసీ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టే సమయానికి ఆర్థికంగా రాష్ట్ర చాలా దెబ్బతిందని, ప్రతి నెలా వచ్చే 18 వేల కోట్ల ఆదాయంలో 6 వేల కోట్ల అప్పుల వడ్డీలకే ఖర్చు అవుతుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం అంశంలో వెనుకాడటం లేదని అన్నారు. ఆర్థిక లీకేజీలను, ఆడంబరాలను అరికడుతూ ప్రజల సంక్షేమం కోసం ఖర్చు చేస్తున్నామని అన్నారు.

గీత కార్మికులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రభుత్వ భూములలో సామూహికంగా పెద్ద ఎత్తున ఈత చెట్లు పెంచే అవకాశాలను పరిశీలించి ఆ దిశగా చర్యలు చేపడతామని ప్రభుత్వ విప్ తెలిపారు. కాలువలకు ఇరు వైపులా ఈత చెట్లు నాటేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఈత, తాటి చెట్లను పెంచాలని అన్నారు.

జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ నాగుల నత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన కాటమయ్య రక్షక కవచ కిట్లను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషమని అన్నారు. గతంలో అనేక ప్రమాదాలు జరిగేవని, వాటిని నివారించేందుకు ప్రభుత్వం సేఫ్టీ పరికరాలను అందించడం చాలా సంతోషకరమని అన్నారు. ప్రతి గీత కార్మికుడికి రక్షక కిట్ లు చేరాలని, దీనిని వారు వూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు. సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రాణి మాట్లాడుతూ తన చిన్నతనంలో తాటి చెట్టు పై నుంచి గీత కార్మికుడు ప్రమాదానికి గురై మరణించడం గమనించానని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు ఎక్కడా జరగకుండా ప్రభుత్వం భావించి అందిస్తున్న కాటమయ్య రక్షక కవచ కిట్ల పంపిణీ చేస్తుందని దీనిని వూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ× సిరిసిల్ల నియోజకవర్గాలలో 200 మంది ఎంపిక చేసిన లబ్ధిదారులకు రక్షక కిట్లను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ రక్షక కిట్ ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, దీని వినియోగంపై కార్మికులకు శిక్షణ సైతం అందించామని, దీనిని కార్మికులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని, ప్రమాదాల నుంచి రక్షణ పొందాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, బీసి సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్, అబ్కారీ శాఖ అధికారి పంచాక్షరీ, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షులను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 15 : (నేటినిజం ప్రతినిధి): ఇటీవల జరిగిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల్లో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడిగా వేములవాడ పట్టణానికి చెందిన బుస్స దశరథం,వేములవాడ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా సిద్దాంశెట్టి వేణు గెలుపొందగా సోమవారం కాంగ్రెస్ నాయకులు పీర్ మహమ్మద్, పులి రాంబాబు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు..

ఇండియా మొబైల్ కాంగ్రెస్ లో 120 దేశాల ప్రతినిధులు, 400 మంది ప్రదర్శనకారులు, 900 అంకుర పరిశ్రమలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 15 : న్యూఢిల్లీ భారత మండపంలో అక్టోబర్ 15, ఉదయం 10 గంటలకు 'అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్స్ యూనియన్ (ఐటీయూ) - ప్రపంచ టెలికమ్యూనికేషన్స్ ప్రామాణీకరణ సభ (డబ్ల్యూటీఎస్ఏ)' సమావేశాలను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభిస్తారు. 'ఇండియా మొబైల్ కాంగ్రెస్-2024' 8వ సంచికను సైతం ప్రధాని ప్రారంభిస్తారు.

ఐక్యరాజ్య సమితి డిజిటల్ సాంకేతికతల సంస్థ అయిన అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్స్ యూనియన్ చేపట్టే ప్రామాణీకరణ పనులను నాలుగేళ్ళకు ఒకసారి జరిగే డబ్ల్యూటీఎస్ఏ సమావేశాలు పర్యవేక్షిస్తాయి. 'ఐటీయూ-డబ్ల్యూటీఎస్ఏ' సమావేశాలకు- ఆసియా పసిఫిక్ ప్రాంతంలో తొలిసారిగా భారత్ ఈ సమావేశాలకు ఆతిథ్యం ఇస్తోంది.

190 దేశాల నుంచి, టెలికాం, డిజిటల్, ఐసీటీ రంగాలకు ప్రాతినిధ్యం వహించే 3000 మంది పరిశ్రమ ప్రముఖులు నహా విధానకర్తలు, సాంకేతిక నిపుణులు హాజరయ్యే ఉన్నతస్థాయి సమావేశాలివి.

బిగ్ డేటా, 6జి, ఏఐ, ఐఓటీ, సైబర్ సెక్యూరిటీ వంటి అత్యాధునిక కీలక సాంకేతికతలకు సంబంధించిన అంశాలను వివిధ దేశాలు చర్చించే వేదికగా, భవిష్యత్తులో ఆయా సాంకేతికతల ప్రమాణాలను నిర్ధారించే వేదికగా డబ్ల్యూటీఎస్ఏ-2024 నిలుస్తుంది. ఎంతో ప్రాధాన్యం కలిగిన ఇటువంటి సమావేశాలకు ఆతిథ్యం ఇవ్వడం వల్ల, ప్రపంచ టెలికాం రంగాన్ని మలిచే, భవిష్య సాంకేతికలను నిర్దేశించే అవకాశం భారత్ కు లభిస్తుంది. మేధోసంపత్తి హక్కులు, ప్రామాణిక కీలక పేటెంట్లను పొందడంలో మెళకువలను మన దేశ అంకుర పరిశ్రమలు, పరిశోధనా సంస్థలు గ్రహించగలుగుతాయి.

ఇక ప్రముఖ టెలికాం కంపెనీలు, సృజనకారులు పాల్గొనే 'ఇండియా మొబైల్ కాంగ్రెస్', దేశ సృజనాత్మక వాతావరణాన్ని సమర్థంగా ప్రదర్శిస్తుంది. క్వాంటం టెక్నాలజీ, సర్క్యులర్ ఎకానమీ (పునర్వినియోగ ఆర్థిక వ్యవస్థ), 6జి, 5జి సాంకేతికత వినియోగ సందర్భాల ప్రదర్శన, క్లౌడ్ కంప్యూటింగ్, ఎడ్జ్ కంప్యూటింగ్, ఐఓటీ, సెమీకండక్టర్లు, సైబర్ భద్రత, హరిత సాంకేతికత, శాట్ కాం, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి రంగాల్లో తాజా ప్రగతిని ప్రదర్శిస్తాయి.

ఆసియాలోనే అతి పెద్ద డిజిటల్ సాంకేతిక వేదిక అయిన ఇండియా మొబైల్ కాంగ్రెస్, పరిశ్రమలు, ప్రభుత్వం, విద్యా సంస్థలు, అంకుర పరిశ్రమలు, ఇతర కీలక భాగస్వాముల కోసం సృజనాత్మక పరిష్కారాలు, సేవలు, అత్యాధునిక సాంకేతికత టెలికాం వాతావరణ సందర్భాలను ప్రదర్శించే వేదికగా ప్రపంచవ్యాప్తంగా పేరుంది.

ఇండియా మొబైల్ కాంగ్రెస్ లో 900 అంకుర పరిశ్రమలు సహా, 120 దేశాల ప్రతినిధులు, 400 మంది ప్రదర్శనకారులు పాల్గొంటారు. 900 కి పైగా సాంకేతికతల వినియోగ సందర్భాల ప్రదర్శన సహా 600 భారతీయ, విదేశీ ప్రతినిధులు ప్రసంగించే 100 సదస్సులకు ఇండియా మొబైల్ కాంగ్రెస్ వేదిక కానుంది.

పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు సహకరించండి : ఎమ్మెల్యే మాధవరం

హైదరాబాద్, అక్టోబర్ 15 : : కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో పార్కులు, గ్రేవీయార్డ్‌లు, కమ్యూనిటీ హాల్‌ల పనులు పెండింగ్‌లో ఉన్నాయని, ఆ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను కేటాయించాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్‌ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకోరారు. మంగళవారం కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో.. నియోజకవర్గ సమస్యలపై జడ్సీతో ఎమ్మెల్యే కృష్ణారావు చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాలనీలు, బస్తీలలో ప్రజల అవరాలను తీర్చేందుకు పార్కులు, గ్రేవీయార్డ్‌లు, కమ్యూనిటీ హాల్‌ల నిర్మాణ పనులను శ్రీకారం చుట్టామన్నారు.

చేపట్టిన పనులు మధ్యలోనే ఆగిపోయాయని, ఆ పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తిచేసేందుకు అవసరమైన నిధులు కేటాయించి పనులను త్వరగా పూర్తిచేయాలని కోరారు. అలాగే నియోజకవర్గంలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి జడ్సీ అపూర్వ్ చౌహాన్ సానుకులంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఈ చిన్నారెడ్డి, ఈఈ గోవర్ధన్ ఉన్నారు.

నేడు ఏపీ కేబినెట్.. నూతన పారిశ్రామిక విధానంపై చర్చించే అవకాశం

అమరావతి, అక్టోబర్ 15: ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గభేటీ ఈనెల 16న (బుధవారం) సచివాలయంలో జరుగనుంది.

ముఖ్యమంత్రి చంద్రబాబుఅధ్యక్షతన జరుగనున్న సమావేశంలో టీడీపీ, బీజేపీ, జనసేనకు చెందిన మంత్రులు పాల్గొననున్నారు.

ఈనెల 9న జరుగవలసిన కేబినెట్ సమావేశం పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటామరణంతో ఆయనకు గ